ANDHRA JYOTI, VIJAYAWADA Regd: No. HV 637

ఆంధ్రజ్యోతి

ఉద్యమం

★★★ Telephones 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 274

విజయవాడ, ఏప్రిల్ 8, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

వెంటనే ప్రెస్ కంపోజిటర్సు కావలెను

మంచి అనుభవముగల చురుకైన ప్రెస్ కంపోజిటర్సు ముగ్గురు కావలెను. పనిలో నిపుణతను బట్టి జీతము నిర్ణయించబడును. రూల్స్ సహకరించి పెంపులు. దోసపే సౌకర్యములు గలవు వీరుగాక రోజువారిగాను, కాంట్రాక్టు పద్ధతిలోను పనిచేయగోరువారు గూడా సంప్రతించవచ్చును. వారికి గూడ కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కల్గించబడును.

విద్యాలయ ప్రింటర్స్
C/o ప్రాథమిక విద్య కార్యాలయము
మాచవరము (కాలేజీకి ఎదురుగా) విజయవాడ-4

ఉగాది, శ్రీరామనవమి పండుగల సందర్భంగ
ది. 7-4-75 నుండి ది. 19-4-75 వరకు (ఆదివారం మినహా)
మా చేనేత వస్త్రాలు, హోల్‌సేల్, రిటైలు అమ్మకములపై.

10% ప్రత్యేక రిబేటు

మా హెడ్డాఫీసులోను, విజయవాడ శివాలయంవీధిలో కరోనా బూట్‌పాలు కెదురుగవున్న మా డిపోలో, ఈరిబేటు ఇవ్వబడును. 12 రోజులు మాత్రమే గనుక ఈ సదవకాశమును వినియోగించుకొనండి.

భట్టిప్రోలు చేనేత సహకార సంఘము

సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ ఆమరణ నిరశనదీక్ష ప్రారంభం

"ద్వితీయ స్వాతంత్ర్య సమరానికి నాంది" అని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల నాయకుల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— గుజరాత్‌లో త్వరగా ఎన్నికలు జరపాలని, అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్‌కి మద్దతు ఇవ్వాలని కమ్యూనిస్టేతర ప్రతిపక్షం నాయకులు నేడు ప్రకటించారు.

ఇక్కడి శ్రీ దేశాయ్ బంగళా ఆవరణలో జరిగిన ఒక ప్రార్థనా సమావేశంలో లోగడ రాష్ట్రపతి పదవికి పోటీచేసిన శ్రీ త్రిదిబ్ చౌదరి ప్రసంగిస్తూ, భారత దేశం రెండవ స్వాతంత్ర్యోద్యమ ప్రారంభాన్ని ఈ నిరాహారదీక్ష సూచిస్తున్నదని అన్నారు.



శ్రీ మురార్జీ నిరాహారదీక్షను సమర్థిస్తూ సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ కూడా మాట్లాడారు

ప్రార్థనలమధ్య శ్రీ దేశాయ్ నిరాహార దీక్షను ప్రారంభించినప్పుడు ఆయన భవనం ఆవరణలో సుమారుడిన 800 మంది సానుభూతిపరులు "భగవంతుడు మీవెంట వుండుగాక" అని దేశాయ్‌ని ఆశీర్వదించారు.

శ్రీయుతులు జ్యోతిర్మయిబసు, (సి.పి.ఎం.), త్రిదిబ్‌చౌదరి (ఆర్. ఎస్. పి.), బిజూ పట్నాయక్ (ఎ.ఎల్.డి.), నానాజీ దేశముఖ్, వి కె మల్‌హోత్రా (జన సంఘం) కుమారి మణిబెన్ పటేల్ (సంస్థా కాంగ్రెసు) మాజీ ఢిల్లీ మేయరు శ్రీ కిదార్ నాథ్ సాహ్నీ వారిలో వున్నారు.

దోపిడీ లేకుండా ధోతీ, కుర్తా ధరించిన శ్రీ దేశాయ్ తదనంతరం ఆవరణలో నుంచి భవనంలోని ముందు గదిలోకి వెళ్ళారు

శ్రీ దేశాయ్ ఎట్టి ప్రకటన చేయలేదు. "నా తర్యలే నా సందేశాలు" అని ఆయన నిన్న విలేకరులతో చెప్పారు.

నిన్నరాత్రి 7.30 గంటలకు ఒక గ్లాసు పాలు, కొద్దిగా బాదం పప్పులతో ఆయన తన కడపటి భోజనం చేశారు

ఉదయం ఎటువంటి పలహారాలు చేయకుండా, ప్రతిరోజూ ఉదయం పది గంటలకల్లా భోజనం చేయడం శ్రీ దేశాయ్‌కి అలవాటు.

శ్రీ దేశాయ్‌ని కలిసి చూడకుండా నిరాకరించడానికి ఆయన కుమారుడు శ్రీ కాంతిభాయ్ దేశాయ్, కోడలు నిన్న బొంబాయి నుంచి వచ్చారు. శ్రీ దేశాయ్ భార్య శ్రీమతి గుజ బెన్ బొంబాయిలో చికిత్స పొందుతున్నారు.

తన భవనంలో జరిగే సాయంకాలం ప్రార్థనలకు శ్రీ దేశాయ్ ప్రతిరోజూ హాజరౌతారు.

పోటీ నిరాహార దీక్షలు

నేటి ఉదయం 9 గంటలకు శ్రీ మురార్జీ దేశాయ్ తన నిరాహార దీక్షను ప్రారంభించగా, పరిగ్గా అదేసమయానికి, గుజరాత్‌లో త్వరగా ఎన్నికలు జరపాలన్న కోర్కెకు అనుకూలంగా, ప్రతికూలంగా పోటీ రిలే నిరాహారదీక్షలు ప్రారంభమయ్యాయి.

సంస్థా కాంగ్రెసు, జనసంఘంతోసహా నాన్ కమ్యూనిస్టు ప్రతిపక్షాలు, గుజరాత్ లోక్ సంఘర్ష సమితి కార్యకర్తలు వివిధ ప్రదేశాలలో శ్రీ దేశాయ్‌కి మద్దతుగా నిరాహారదీక్షలు ప్రారంభించారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ దేశాయ్ కోర్కెకు ప్రతికూలంగా తమ కార్యాలయాలలో నిరాహారదీక్షలు మొదలుపెట్టారు.

నగరం కేంద్రస్థానం అయిన లాల్ దర్వాజాపద్ద సంస్థాకాంగ్రెసు కార్యకర్తలు తమ నిరాహారదీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మాజీముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్‌తోపాటు దాదాపు వంద మంది రిలే దీక్షలో పాల్గొన్నారు.



"ల్యాండ్ డిక్లరేషన్‌లకు గడువు తిరిగి పొడిగించే ప్రశ్న లేదు"

—రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— వ్యవసాయపు కమతాల పరిమితి చట్టంకింద డిక్లరేషన్ ఫారాలను దాఖలు చేయడానికి నిర్ణయించిన గడువును ప్రభుత్వం తిరిగి పొడిగించబోదని రెవిన్యూమంత్రి శ్రీ పి.నరసారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

రాష్ట్రం మొత్తంమీద రెండున్నర లక్షల డిక్లరేషన్‌లు జరగవలసి వుండగా ఇప్పటికి 27 వేలు దాఖలైనవని శ్రీ రెడ్డి వెల్లడించారు

ఈ డిక్లరేషన్‌లకు ఏప్రిల్ 11వ తేదీతో గడువు పూర్తి అవుతుంది.

డిక్లరేషన్ ఫారాలు లభించడంలేదనే ఫిర్యాదు కేవలం సాకు మాత్రమేనని, ఒకవేళ అడ్డువేసిన ఫారాలు దొరకని పక్షంలో భూస్వాములు ఆ ఫారాలను ఎంగ్రవాయించి, డిక్లరేషన్‌లు దాఖలుచేసే అవకాశం లేకపోలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ నరసారెడ్డి చెప్పారు.

వ్యక్తుల ఆధీనంలోవున్న భూముల వివరాలు తెలుసుకొని, డిపే ప్రభుత్వం అభివృద్ధిపరచనుంది. ప్రభుత్వం సమ్మతించే అచ్చువేసిన ఫారాలమీదనే వివరాలు తెలియజేయాలని కాదు పట్టుపట్టబడంలేదని మంత్రి వివరించారు.

ఇటీవల ప్రభుత్వం అదనంగా మూడు లక్షల ఫారాలను అచ్చువేయించి, అవి దొరకడంలేదని ఏయే ప్రాంతాల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చినవో అక్కడికల్లా వాటిని సరఫరా చేయడం జరిగిందని శ్రీ రెడ్డి చెప్పారు.

జనవరి 8వ తేదీకి ముందే మొత్తం రాష్ట్రానికి పన్నెండు లక్షల ఫారాలను సప్లయి చేసినట్టు అయన ఎత్తిచూపారు.

(ట్రిబ్యునల్స్) వ్యవహారాలలో అనధికారులు వార్డాలదాకా వీలు వున్నదా అని ప్రశ్నించగా, అనధికారుల తగ్గాటును బాధ్యత స్వీకరించవలసివస్తే డిక్లరేషన్‌ల ఎడిటింగులో అనవసరమైన డాక్యుమెంట్ జరగగలదని మంత్రి జవాబుచెప్పారు.

ట్రిబ్యునల్స్‌కు ఎలిమినేషన్ న్యాయ అధికారాలు న్యాయమేకలవని ప్రతి డిక్లరేషన్‌పై వాదోపవాదాలు వినవలసివస్తే అనవసరంగా కాలహరణ జరగగలదని అయన అన్నారు.

ట్రిబ్యునల్స్ ముందు అభ్యంతరాలు దాఖలు చేయడానికి ప్రతి పౌరునికి అధికారం వున్న దృష్ట్యా ఏ వ్యక్తి తప్పుడు సమాచారాన్ని ఇవ్వడని అశిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

అధికారులకు అవసరమైన వివరణలు ఇచ్చి డిక్లరేషన్‌ల స్వీకరణ కృషి పీల్చైనంత శీఘ్రంగా జరగడంలో తోడ్పడే నిమిత్తం ఇద్దరు సీనియర్ అధికారులు రెవిన్యూశాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ రాఘవ ల్యాండ్ రిఫారమ్స్ స్పెషల్ అధికారి శ్రీ ఓబయ్య ఒక నెలరోజులుగా రాష్ట్రంలో పర్యటన జరుపుతున్నారని మంత్రి తెలియజేశారు.

ట్రిబ్యునల్స్ నిర్వహించవలసిన ఇతర కార్యక్రమాలు ఏవీ లేని కారణంగా ట్రిబ్యునల్ స్థాయిలో డిక్లరేషన్‌ల పరిశీలనలో ఆలస్యం జరగబోదని ఒకప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ నరసారెడ్డి చెప్పారు.

లోకసభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

శ్రీ జయప్రకాశ్‌పై దౌర్జన్యాన్ని ఖండించే తీర్మానాన్ని స్పీకర్ స్వీకరించనందుకు నిరసన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— కలకత్తాలో శ్రీ జయప్రకాష్ నారాయణ్‌పై దాడి జరిగిన సంఘటనను ఖండించే తీర్మానాన్ని స్వీకరించడానికి స్పీకర్ నిరాకరించినందుకు నిరసనగా నేడు లోకసభ నుంచి కమ్యూనిస్టేతర ప్రతిపక్షం వాకౌట్ చేసింది

వాకౌట్‌కు సంస్థా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. మిశ్రా నాయకత్వం వహించారు.

ప్రతిపక్షం ఇచ్చిన వాకౌట్ చేసిన సౌహార్దం సభలో ప్రభుత్వం మరింత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని పేర్కొంటుందని పేర్కొంటుంది.

వాయిదా తీర్మానాన్ని స్వీకరించాలని కోరుతూ ప్రతిపక్షం సభ్యులు పట్టుపట్టడంలో 60 నిముషాలపేపు అగ్రహావేశాలతో వాగ్యుద్ధం జరిగిన అనంతరం వాకౌట్ జరిగింది

రాష్ట్రంలో శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యపై వాయిదా తీర్మానాన్ని అనుమతించడానికి స్పీకర్ తిల్లాన్ వదే ఏదే స్పష్టంచేశారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌పై దాడి సంఘటనపై వాయిదా తీర్మానం పట్టిన పశ్చిమ బెంగాల్ శాసనసభలో రావాలని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

దేశంలో పెరిగిపోయిన హింసాకాండ గురించి కొందరు ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన నివారణ తీర్మానంపై చర్చకు అనుమతించవలసని స్పీకర్ స్పష్టం చేశారు అయితే స్పీకర్ అభిప్రాయాలతో ప్రతిపక్షసభ్యులు తృప్తిపడలేదు.

స్థూలంగా మూడు అంశాలపై వాయిదా తీర్మానాలకు పెక్కు నోటీసులు అందినవని ప్రశ్నోత్తరాల అనంతరం స్పీకర్ ప్రకటించారు

కలకత్తాలో శ్రీ జయప్రకాశ్‌పై దాడి జరిగిన సంఘటనపై, దేశంలో హింసాయుత వాతావరణంపై తీర్మానాలకు పెక్కు నోటీసులు వచ్చినాయి.

ఈ తీర్మానాలకు శ్రీ జ్యోతిర్మయిబసు శ్రీ సమర్‌గుహ శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, శ్రీ మధు దండవతే నోటీసులు ఇచ్చారు.

తిరుగుబాటు చేయవలసిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సైన్యానికి చేసిన విజ్ఞప్తిపై వాయిదా తీర్మానానికి శ్రీ ఇంద్రజిత్ గుప్త (సి.పి.ఐ.) మరి పెక్కుమంది నోటీసు ఇచ్చారు.

మురార్జీ దేశాయ్ ప్రారంభించిన అమరణ ప్రాయోపవేశం గురించి మరికొన్ని నోటీసులు అందినాయి. అయితే సభలో జరిగిన చర్చలో చాలా భాగం శ్రీ జయప్రకాశ్‌పై జరిగిన దాడి గురించిన ప్రస్తావనలోనే నడిచింది.

కలకత్తా సంఘటనపై వాయిదా తీర్మానాన్ని స్వీకరించి తీరాలని శ్రీ ఎస్.ఎస్. మిశ్రా శ్రీ మధుదండవతే శ్రీ సమర్‌గుహ శ్రీ జ్యోతిర్మయిబసు, శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రా వాదించారు.

శ్రీ మిశ్రా మాట్లాడుతూ ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన సమస్యగా భావించడం పొరబాటని అన్నారు

అలహాబాద్ హైకోర్టు అవరణలో రివాల్వర్ తోవున్న వ్యక్తిని అరెస్టు చేయడంపై కొంది వారాల క్రితం సభ ఎకగ్రీవంగా తీర్మానం చేసిన సంఘటనను శ్రీ మిశ్రా గుర్తుచేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తోపాటు పార్టీ సభ్యుడు శ్రీ సమర్‌గుహపైన కూడా కలకత్తాలో దౌర్జన్యం జరిగింది. పార్లమెంటు ఎక్షాంతం చూపించరాదని కలకత్తా సంఘటనను కూడా పార్లమెంటు గర్హించాలని శ్రీ మిశ్రా కోరారు.

ఈ వ్యవహారంలో పార్లమెంటు ద్వంద్వ విధానాన్ని ఏమీ అనుసరించడం లేదని స్పీకర్ అన్నారు.

సభ ఇంతకు ముందు ఆమోదించిన తీర్మానం ప్రధాన మంత్రి భద్రతకు సంబంధించినదని స్పీకర్ స్పష్టంచేశారు.

ప్రతిపక్షం విఫలయత్నం

ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని సస్పెండ్ చేసి కలకత్తాలో శ్రీ జయప్రకాష్‌పై దాడి జరిగిన సంఘటనను చర్చకు తీసుకోవాలని ప్రతిపక్షం నేడు విఫలయత్నం చేసింది.

శ్రీ జ్యోతిర్మయి బసు, శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రా, శ్రీ మధుదండవతే ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని సస్పెండ్ చేయాలన్న తీర్మానం ప్రతిపాదించారు.

తమ తీర్మానంపై ఓటింగ్ పెట్టకుండా తమ వాదనను వినాలని వారు కోరారు అయితే స్పీకర్ నిరాకరించారు,

ఈ తీర్మానంపై ఓటింగ్ జరుపుతున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

తీర్మానానికి అనుకూలంగా 22, ప్రతికూలంగా 86 ఓట్లు వచ్చినట్టు స్పీకర్ ప్రకటించగానే సభ్యులు పిగ్గు సిగ్గు" అని గేలిచేశారు.

వారంరోజుల విరామం అనంతరం నేడు సభ సమావేశం కాగానే శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌పై దాడి, సంస్థా కాంగ్రెసు నాయకుడు మురార్జీ దేశాయ్ ప్రారంభించిన నిరాహారదీక్షపై మాట్లాడడానికి పలువురు ప్రతిపక్ష సభ్యులు లేచారు.

కలకత్తాలో శ్రీ జయప్రకాష్‌నారాయణ్‌పై కాంగ్రెసు రౌడీలు దాడి జరిగారని శ్రీ జ్యోతిర్మయిబసు అరోపించారు.

పోలీసు ఎస్కార్టుపోలీస్‌ద్వారా పశ్చిమ బెంగాల్ సమాచార శాఖమంత్రి ప్రచారాలను రెచ్చగొట్టారని అరోపించారు.

"ఫాసిజం — పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కలసి వర్ధిల్లు జాలవు" అని శ్రీ జ్ఞానేశ్వర్ అన్నారు.

కలకత్తాలో జరిగిన రౌడీ ఎనుబంధ శ్రీ సమరీ గుహా ప్రత్యక్షసాక్షి అని లియే శ్రీ జ్ఞానేశ్వర్ మిశ్రా ప్రకటించారు. అయిన మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కూడా కోరారు.

కలకత్తాలో రాజ్యాంగం విఫలమైనదికనుక ఉర్చుచే ఎక్కు పార్లమెంటుకు కలదని ఉద్ఘాటించారు

ప్రశ్నోత్తరాల తరువాతనే ఈ సమస్యను ప్రస్తావనకు తేవచ్చునని స్పీకర్ స్పష్టంచేశారు.

జరిగిన సంఘటనలోని యదార్థాలు కలకత్తా పత్రికలలో సవిస్తరంగా వచ్చాయని శ్రీ సమరీ గుహా అన్నారు.

శ్రీ నారాయణ్‌ను కాపాడబోయి తాను పైకి కన్నింపని గాయాలకు గురైనట్టు తానే కనుక అడ్డువడకపోతే శ్రీ నారాయణ్ దవిపోయివుండేవారని కూడా శ్రీ గుహా పేర్కొన్నారు

శ్రీ మిశ్రా, శ్రీ గుహా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా ఆక్షేపించారు.

శ్రీ జయప్రకాశ్‌పై దాడి జరగలేదని శ్రీ ప్రియర్ జన్‌దాస్ మున్షీ (కాంగ్రెసు) అభిప్రాయపడ్డారు.

తప్పుడు దాడి జరిగినట్టు శ్రీ జయప్రకాశ్ చెప్పలేదని శ్రీ శిశిభూషణ్ పేర్కొన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

బస్సు ప్రమాదంలో ఇద్దరి మృతి: 37 మందికి గాయాలు

విజయనగరం సమీపాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం ఏప్రిల్ 7 — ఇక్కడికి 35 మైళ్ళ దూరానవున్న విజయనగరం పట్టణం పక్కన నాయంత్రం సిరోతలలనుండి విజయనగరానికి వస్తున్న ఒక ప్రాంతీయ బస్సు ప్రమాదవశాత్తు ఒకచెట్టును ఢీకొన్న సంఘటనలో ఇద్దరు ప్రయాణం గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.

మరో 37 మంది గాయపడ్డారు. గాయపడ్డవారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్టు చెప్పబడుతున్నది. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం విజయనగరంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. తరువాత వారిలో కొందరిని నేడు విశాఖపట్నానికి తీసుకువచ్చారు.

మంత్రివర్గం ఏర్పాటుకు మిశ్రాకు గవర్నర్ ఆహ్వానం

పాట్నా, ఏప్రిల్ 7— మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ జగన్నాథ మిశ్రాను బీహార్ గవర్నర్ శ్రీ భండారీ నేడు ఆహ్వానించారు.

డాక్టర్ మిశ్రా గవర్నర్‌ను నేటి సాయంత్రం కలుసుకొని తన మంత్రివర్గం ఏర్పాటును గురించిన వివరాలను తర్వాత తెలుస్తున్నది

అనంతరం డాక్టర్ మిశ్రా విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ నుంచి తిరిగి రాగానే నూతన మంత్రివర్గం ఏర్పడగలదని ప్రకటించారు

అయన రేపు మంత్రివర్గం ఏర్పాటు సమస్యపై కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం ఢిల్లీ వెడతారు. తిరిగి రావడమే తేదీనగాని, పదినగాని వస్తారు.

ఢిల్లీనుంచి గవర్నర్ నిన్న గంటలోగానే రాజీనామా పత్రం సమర్పించారు.

శ్రీ గఫూర్ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు అధికారం కొనసాగించవలసిందని అదేశించారు.

ఒకే ఇంటిలో ఆరుగురి దారుణహత్య

మెదక్ జిల్లా గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— మెదక్ జిల్లా నిడ్దిపేట తాలూకాలోని ఇసనపల్లి గ్రామంలో ఒక కుటుంబంలోని ఆరుగురు సభ్యులను, ఒక నౌకరును నిన్న రాత్రి దారుణంగా హత్య చేశారు.

కొంతమంది అజ్ఞాత నేరస్తులు శ్రీ నాగుల రామచంద్రం ఇంట్లో ప్రవేశించి, 60 సంవత్సరాల వయస్సు గల శ్రీ నాగుల రామచంద్రుడు, 45 సంవత్సరాల వయస్సు గల అయన భార్య గంగవ్వను 26, సంవత్సరాల కూతురు సరోజను, ఎనిమిది సంవత్సరాల మనుమడు బాలరాజును, రెండు సంవత్సరాల పడ్డ అను మనుమరాలును, 22 సంవత్సరాల వయస్సు గల మీసన్‌పల్లి చంద్రయ్య అను నౌకరును గొడ్డళ్ళతో నరికి చంపివేయటం జరిగింది. వీరి శరీరాలపైవున్న ఆభరణాలను అంటుకోలేదు

పోలీసు అధికారులను వెంటనే ఆ ప్రాంతానికి పంపించారు. పేరిముద్రలు మైన అంతవాలను ఇవ్వడం కష్టమని. ఇడెంటిఫికేషన్ నిపుణులను కూడా అక్కడికు పంపి తదుపరి జరిగింది. ఆ కేసు విచారణను సి. ఐ. డి. క్రైమ్ బ్రాంచికి అప్పగించారు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (క్రైమ్స్) అజమాయిషీకింద ఆ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంచనాలకంటె తక్కువగా ఆహారధాన్యాల దిగుమతి

రాబీ పంట సమృద్ధిగా పండిన దృష్ట్యా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— రాబీ పంటబాగా పండడంవల్ల 1975—76లో ఆహార ధాన్యాల దిగుమతులు బడెట్ అంచనాకన్నా తక్కువగా వుండవచ్చునని వ్యవసాయశాఖసహాయ మంత్రి శ్రీ ఎ పి. షిండే నేడు లోకసభలో సూచనప్రాయంగా వెల్లడించారు.

ప్రస్తుత ధోరణుల ప్రాతిపదికపై బడెట్ అంచనాలలో పేర్కొన్న ప్రకారం 55 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ప్రభుత్వం దిగుమతి చేసుకొనున్నదా అని శ్రీ బి. వి. నాయక్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ షిండే పై విషయం చెప్పారు.

దిగుమతులకు సంబంధించిన ఇచ్చిత నివేదికలను ఇవ్వడం కష్టమని. అడ్డెటిల్ దిగుమతులకు కేటాయింపు జరిగిన దిగుమతికి సంబంధించిన అసలు పర్మిట్లు లను విడిగా గెకొనడం జరిగిందని శ్రీ షిండే చెప్పారు.

"అయితే, రాబీ పంట బాగా వున్నందున మనం అనుకున్నంత పరిమాణంలో దిగుమతులు చేసుకొనకపోవచ్చు" అని అయన అన్నారు.

ఎంతలు చాలా ప్రోత్సాహకరంగా వున్నాయని, అందువల్ల దిగుమతి అవసరాలను గురించి జాగ్రత్తగా ఎప్పటికప్పుడు సమీక్షించవలసివుందన్న శ్రీ ఎస్.ఎస్. వాండే ప్రశ్నకు జవాబుగా శ్రీ షిండే చెప్పారు.

పంటల సరళి దృష్ట్యా, వచ్చే సంవత్సరంకోసం బయట విత్తనాలకు ప్రభుత్వం ఏర్పాటుచేసే ఎతిపాదనలు వున్నయా అని శ్రీ భోజ్ అడుగగా, ప్రస్తుత దోరణి కొనసాగితే, కొంత బయట విత్తనాలు ఎర్పడగలవని శ్రీ షిండే చెప్పారు. ప్రొక్యూర్ చేసి దిగుమతి చేసుకున్న ఆహార ధాన్యాలనుంచి అటువంటి విత్తనాలు ఎర్పరిచుకునే అవకాశాలు వున్నాయి అయి అన్నారు.

దిగుమతులలో, పి. ఎల్ 480 ఒప్పందం కింద ఏ మేరకు దిగుమతులు వుండగలవని శ్రీ పిలూమోడీ ప్రశ్నించారు

1975 జూన్ 30 వరకు 1000000 టన్నులు అని మంత్రి జవాబు చెప్పారు పి.ఎల్. 480 కింద రెండు లక్షలు లేదా మూడు లక్షల టన్నుల విత్తనాన్ని అమెరికా నుంచి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం వాషింగ్టన్ ప్రభుత్వాన్ని కోరిందా అని, ఇండియా బసుమతి రకం విత్తనాన్ని ఇప్పటికి ఎగుమతిచేస్తున్న కారణాన వాషింగ్టన్ ఈ విజ్ఞప్తిని అంగీకరించలేదా అని శ్రీ ఇంద్రజిత్ గుప్తా అడుగగా, అమెరికన్ ప్రభుత్వంతో కొంత సంప్రతింపులు జరిగాయని మంత్రి ధృవీకరించారు.

అయితే బసుమతి విత్తనం ఎగుమతి చేసుకునే హక్కును ఇండియా వదలుకొనదానికి సిద్ధంగా లేదని అయన చెప్పారు.

విత్తనం దిగుమతి చేసుకునే విషయంలో ఇంకా తుది నిర్ణయం తీసికొనడం జరుగలేదని అయన అన్నారు.

ఎగుమతుల అభివృద్ధికి వీలుగా దిగుమతి విధానం

లోకసభకు సమర్పించిన పత్రంలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— 1975-76 సంవత్సరానికి నేడు ప్రకటించిన దిగుమతుల విధానం ప్రాథమిక స్వరూప స్వభావాలు నిరుటి విధానం మాదిరిగానేవున్నాయి. అయితే, పారిశ్రామిక ఉత్పత్తులను పెంచడానికి ఎగుమతులను ఎటిషం చేయడానికి అదనంగా కొన్ని చర్యలకు ఇందులో అవకాశం కల్పించారు.

వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ దిగుమతుల విధాన పత్రాన్ని నేడు లోకసభకు సమర్పించారు

పారిశ్రామికాభివృద్ధిని ఇలోధికంగా పెంపొందించడానికి, ఆ ఉత్పత్తులను సాధ్యమైనంత వరకు ఎగుమతి మార్కెట్టులకు మళ్ళించడానికి వీలుగా ఎద్దడులలో, విధానాలలో మరింత ఎటిషమైన మార్పులను ఈ పత్రంలో నిర్దేశించారు.

దిగుమతులకు ప్రత్యామ్నాయంగా వుండే ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, అంతరసరం కాపాడుకున్న దిగుమతులను తొలగించడానికి కూడా ఈ విధానం నిర్దేశిస్తున్నది.

ముడిపదార్థాలు, విడిభాగాల దిగుమతులకై లైసెన్సులు ఇచ్చేందుకు కొత్త పద్ధతి అవలంబిస్తారు వెనుకటి విధానాన్నిబట్టి కొత్త లైసెన్సులు దొరుకుతాయి.

ముడిపదార్థాలకు దిగుమతి లైసెన్సులు ఇవ్వడంలో జరుగుతున్న విలంబనాన్ని తొలగించడానికికూడా విధానాలలో మార్పు చేశారు.

సమానమైన పనికి సమాన వేతనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— సమానమైన పనికి సమాన వేతనాన్ని చెల్లించేటట్టు చూడడానికి వీలుగా పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని త్వరలో ప్రవేశపెడుతుంది సాధ్యపడగలదని ప్రభుత్వం అశిస్తున్నట్టు నేడు లోకసభలో విద్యా మంత్రి శ్రీ నూరుల్ హసన్ తెలియజేశారు

శ్రీ ఇంద్రజిత్ గుప్త అడిగిన ప్రశ్నకు శ్రీ హసన్ బదులు చెబుతూ ఈ చట్టాన్ని రూపొందించడంలో స్త్రీల ఉద్యోగావకాశాలకు ఎట్టి భంగం కలగకుండా శ్రద్ధ వహించాలన్న విషయాన్ని మనస్సులో వుంచు కొనగలమని హామీ ఇచ్చారు వ్యవధిచార నిర్మాణాన్ని చట్టాన్ని సవరించే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నట్టు అయన తెలిపారు.

10 న ఢిల్లీకి సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 — ఇండియాలో ఏప్రిల్ ఎదవనుంచి 17 వ తేదీ వరకు పర్యటన జరిపే నిమిత్తం సోవియెట్ యూనియన్ నుంచి సుప్రీం సోవియెట్ ప్రెసీడియం ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్.వి. నిమాక్సెకోవ్ నాయకత్వాన పార్లమెంటరీ ప్రతినిధి వర్గం రానున్నది.

21వ అఖిలభారత చేనేత వారోత్సవములు

రూపాయికి 10+10 (20) పైసల స్పెషల్ రిబేటు

విజయవాడ — గాంధీనగరం, జింఖానా క్లబ్ ఆవరణలో

8—4—75 మంగళవారం ప్రోగ్రాం :

రాత్రి గం॥ 7.00 నుండి 11.00 వరకు

శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి & పార్టీ వారిచే
"సత్య హరిశ్చంద్ర" నాటకం

ఆంధ్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్, విజయవాడ—3.

విశ్వవిద్యాలయ నిర్వహణలో విద్యార్థులకు భాగస్వామ్యం

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ హసన్ సూచన

తిరుపతి, ఏప్రిల్ 7— విశ్వవిద్యాలయం వ్యవహారాలలో విద్యార్థులు పాల్గొనేటట్టు గట్టి ప్రయత్నాలుచేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ సూచించారు. అందుకోసం ఒక కార్యక్రమాన్ని విద్యార్థులతో సంప్రతించి ప్రతి విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలలు రూపొందించాలని కూడా అయన సూచించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత శని, ఆదివారాలలో గొప్పదనాలు పాల్గొనడానికి ఏర్పాటులు చేస్తూ, ప్రొఫెసర్ హసన్ ఈ సూచన చేశారు. విద్యావిధానం ప్రధానంగా విద్యార్థుల ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించవలసిందని, ఉభయపక్షాలు పరస్పరం చెప్పుకొంటారని అయన అన్నారు.

విశ్వవిద్యాలయాలు విద్యార్థులు, పెద్దవారని, వారి ఆ పద్ధతిగానే చూడవలసిన అవసరం వుందని అయన చెప్పారు అందువల్ల విశ్వవిద్యాలయ నిర్వహణలో విద్యార్థులు పాల్గొనడం అవసరమని కేంద్ర మంత్రి అన్నారు.

1975 ఏప్రిల్ 8 మంగళవారం	1975 ఏప్రిల్ 9 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఫాల్గుణ బ॥ ద్వాదశి: మ॥ 1-50 శతభిషం: రా॥ 7-00 వర్జ్యం: రా॥ 2-03 నుంచి 3-48 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఫాల్గుణ బ॥ త్రయోదశి: సా॥ 5-13 పూర్వాభాద్ర:రా॥ 9-26 వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

శ్రీ మిశ్రా ఎన్నిక

బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ జగన్నాథ్ మిశ్రా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంలో చెప్పుకోదగు విశేషం ఏమీలేదు. ఇదివరలో కూడా ముఖ్యమంత్రుల ఎన్నిక ఏకగ్రీవంగానే జరిగింది. అయినా, ఎన్నికయిన తర్వాత వారిపై పార్టీలో వ్యతిరేకత పొడచూపడానికి ఎంతో కాలం పట్టలేదు.

అయితే, ఇదివరలో ముఖ్యమంత్రుల ఎన్నికకు, ఈ సారి ఎన్నికకు ఒక చిన్నతేడా వున్నట్లు తోస్తుంది. ఇంతకు ముందు ప్రతిసారి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నిర్ణయానుసారమే ముఖ్యమంత్రి ఎన్నిక జరిగేదని, ఈ సారి అధిష్ఠాన వర్గం ప్రమేయం లేదని చెబుతున్నారు. ప్రత్యర్థులైన శ్రీ మిశ్రా, శ్రీ పాండేలలో ఎవరైనా ఒకటనని అధిష్ఠానవర్గం భావించి వుండవచ్చు. లేక, ఇంతకు ముందు తాను అనుసరించిన పద్ధతి విఫలమైనందున ఈ సారి జోక్యం కలిగించుకోరాదని అధిష్ఠాన వర్గం భావించి వుండవచ్చు. ఏమైనా, శ్రీ పాండే పోటి నుంచి విరమించుకోవడం, శ్రీ-మిశ్రా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

అయితే, ఈ ఏకాభిప్రాయం ఎన్నాళ్ళు నిలుస్తుందని ప్రశ్న. బీహారు పెద్ద రాష్ట్రాలలో ఒకటి. అందువల్ల దానికి పెద్ద మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవచ్చు. కాని ఎంత పెద్ద మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసినా, మంత్రి పదవులు కోరేవారు ఇంకా మిగిలే వుంటారు. వీరు అసంతృప్తి చెంది పార్టీలో తిరిగి అసమ్మతి వర్గం బయలుదేరవచ్చు. పెక్కు రాష్ట్రాలలో జరుగుతున్నది ఇదే. బీహారులో ఎన్నో మంత్రి వర్గాలు వరసగా పడిపోతూ రావడానికి కారణం కూడా ఇదే.

బీహారుకు చాలా కాలంగా సుస్థిరమైన ప్రభుత్వం లేక దాని పరిపాలన అధ్వాన్నమై పోయింది. రాష్ట్రంలో ఒక వంక దుర్భిక్షం, మరొక వంక వరదలు తాండవిస్తున్న సమయంలో కూడా ప్రత్యర్థుల నుంచి తమ పదవిని కాచుకొనడంతోనే ముఖ్యమంత్రులకు సరిపోయింది. ఇప్పుడు కొత్తగా ఎన్నికైన శ్రీ మిశ్రా ఈ అధ్వాన్నపు పరిస్థితిని ఏ విధంగా చక్కదిద్దగలరో, రాష్ట్రానికి సుస్థిర ప్రభుత్వాన్ని ప్రసాదించడంలో ఎంతవరకు కృతకృత్యుడు కాగలరో చూడాలి.

చాంకైషేక్

జనరలిస్సిమో చాంకైషేక్ మృతివార్త ఈ నాడు సంచలనం కలిగించగల వార్త కాదు. ప్రపంచ రాజకీయాలపై ఆయన ప్రభావం అంతరించి చాల కాలమైంది.

కాని, ఒకనాడు చైనాలో, ఆసియాలో ఆయనది చాలా ముఖ్యమైన పాత్ర. చైనా రిపబ్లిక్ స్థాపకుడైన సన్ యత్ సెన్ అనుయాయిగా, సన్ యత్ సేన్ మరణం తర్వాత 1925 నుంచి 1949 వరకు చైనా జాతీయ ప్రభుత్వం అధినేతగా ఆయన వ్యవహరించాడు జపానీతో యుద్ధం రోజులలో తప్ప మిగిలిన కాలంలో ఎక్కువ భాగం కమూనిస్టులతో పోరాటంలోనే ఆయన గడిపాడు అమెరికా అపారమైన ధన, సైనిక సహాయం చేసినా, ఆయన ప్రభుత్వం అవినీతి మయం, అసమర్థం అయినందున కమ్యూనిస్టులు— ఈ నాడు దక్షిణ వియత్నాంలో జరుగుతున్నట్టు — చాంకైషేక్ సేనలను సులభంగానే ఓడించారు. చివరకు విశాలమైన చైనా భూభాగం వారి కైవసమై చాంకైషేక్ తైవాన్ ద్వీపానికి పారిపోవలసి వచ్చింది

ఎప్పటికైనా చైనాను తిరిగి జయించగలననే చాంకైషేక్ చివరివరకు కలలుకంటూ వుండేవాడు. తనదే అసలైన చైనా ప్రభుత్వమని వాదించేవాడు. ఇటీవలివరకు అమెరికా కూడా ఈ వాదాన్ని సమర్థించింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలోను, భద్రతా సంఘంలోను చైనా స్థానంలో తైవాన్ ప్రభుత్వం కొనసాగడానికే అమెరికా తోడ్పడింది. తుదకు తన విధానాన్ని మార్చుకుని తైవాన్‌ను, చైనాను వేర్వేరు దేశాలుగా అది గుర్తించక తప్పలేదు.

ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో చాంకైషేక్ ఉచ్ఛస్థితిలో వుండేవాడు. చైనా రంగంలో మిత్రరాజ్య సేనలకు ఆయన సర్వాధిపతి. అగ్రరాజ్య పంచకంలో ఒకటిగా గుర్తింపు పొందినందున ఆయన కయిరో మహాసభకు తన దేశ ప్రతినిధిగా హాజరయ్యాడు. బహుశా కమ్యూనిస్టులపట్ల సన్ యత్ సేన్ విధానాన్నే కొనసాగించి, వారితో అంతర్యుద్ధానికి తలపడకుండా వుంటే ఆయన పతనం తప్పివుండేదేమో.

ఇద్దరు యాత్రికులతో సోయుజ్ రోదసీ నౌక ప్రయోగ వైఫల్యం

మాస్కో, ఏప్రిల్ 7— సోవియెట్ యూనియన్ మొన్న శనివారంనాడు ఇద్దరు యాత్రికులతో సోయుజ్ రోదసీ నౌకను ప్రయోగించింది. కాని రాకెట్ సరిగా పని చేయని కారణంగా రోదసీ యాత్రను విరమించుకోవలసివచ్చిందని నిన్న టాస్ ప్రకటించింది.

ఈ కొత్త సోయుజ్ నౌకలో ప్రయాణీకులుగా ఎన్నికైన కర్నల్ వాసిలీ లజరెవ్, ఒలెగ్ మకరోవ్‌లు ఇద్దరు అకస్మాత్తుగా తమ యాత్రను రద్దు చేసికొని, సురక్షితంగా క్రిందకు దిగారని కూడా టాస్ తెలియజేసింది.

సాల్యూట్-4 రోదసి ప్రయోగశాలలో ప్రవేశించి, శాస్త్రీయ ప్రయోగాలను కొనసాగించే నిమిత్తం ఈ ఇద్దరు యాత్రికులను కొత్త రోదసి నౌకలో పంపడానికి ప్రయత్నించారు. కాని రాకెట్ మూడవ భాగం సరిగా పని చేయక పోవడంవల్ల అకస్మాత్తుగా యాత్రను విరమించి, ఇద్దరు ప్రయాణీకులు భూమికి సురక్షితంగా తిరిగి వచ్చారు.

రోదసి నౌక సైబీరియా పశ్చిమ ప్రాంతంలోని గార్నో-అల్టాయిస్క్ పట్టణానికి నైఋతి దిశగావున్న ప్రదేశంలో సురక్షితంగా క్రిందకు దిగింది. రక్షణ బృందాలు ఇద్దరు రోదసి యాత్రికులను విరవాయకరంగా ప్రయోగ కేంద్రానికి చేర్చగలిగాయి ఇద్దరు రోదసీ యాత్రికులు ఉల్లాసంగా వున్నారని టాస్ తెలియజేసింది.

శ్రీ జయప్రకాశ్‌పై దౌర్జన్యంపట్ల శ్రీ రాయ్ విచారం

దుర్గాపూర్, ఏప్రిల్ 6— కలకత్తాలోని విశ్వవిద్యాలయ ఇన్‌స్టిట్యూట్ హాలులో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గత రెండవ తేదిన సభ జరగకుండా చేసినందుకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ నిన్న విచారం వ్యక్తంచేశారు

ఇక్కడి బహిరంగ సభలో ప్రసంగిస్తూ అంతకుముందు, ఆ రోజున జరిగిన ఒక సభలో ప్రధాని శ్రీమతి గాంధీపై శ్రీ నారాయణ్ చేసిన వ్యాఖ్యలకు రెచ్చిపోయిన కాంగ్రెసు యువకులు ప్రమాదకరమైన పనులు జరిపారని ఆయన అన్నారు.

పరి పైరు సాగులో పొట్టి వంగడాల ప్రత్యేకత

మన రాష్ట్రంలో నీటిపారుదల క్రింద వున్న భూమిలో 18.7 శాతం వరిసాగుక్రింద వున్నది. కొన్ని ప్రాంతాలలో సంవత్సరంలో 10 మాసాలు నీటివారుదల వసతిగల భూములు ఉన్నవి. మన రాష్ట్రంలో సంవత్సరం పొడుగున వాతావరణం, శీతోష్ణస్థితి వరి పాగుకు మంచి అనుకూలంగా వున్నవి. డెల్టాప్రాంతాలు తప్పించి, ఇతర ప్రాంతాలలో వరిపైరు కాలువల క్రింద, చెరువులు, బావులక్రింద సాగుచేయబడుతున్నవి. ఇట్టి ప్రాంతాలలో పొట్టిరకాలు సాగుచేసి, అధిక పంటను పండించడానికి వనరులు కలవు.

మొత్తం వరిసాగు విస్తీర్ణంలో 10 శాతంపైగా నీటి ముంపునకు, ముడుగునష్టానికి గురికాని భూములు కలవు రాష్ట్రంలో మొత్తం వరిసాగు విస్తీర్ణంలో 60 శాతం పైగా హెచ్చు దిగుబడినిచ్చే పొట్టిరకాలు వాడకంలో వున్నవి డెల్టా ప్రాంతాలలో దాళ్వా పంటకాలంలో వరి విస్తీర్ణంలో 90-95 శాతం మేరకు పొట్టిరకాలు సాగులోవున్నవి కావున, హెచ్చు దిగుబడినిచ్చే పొట్టిరకాలు రైతుల మన్నన పొందినవని చెప్పవచ్చు.

మొట్టమొదటిసారిగా 1976లో తైచుంగ్ నేటివ్-1 అనే పొట్టిరకాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. ఈ రకం దాళ్వాపంట కాలంలో మంచి ఫలసాయాన్ని ఇచ్చినప్పటికీ, సార్వాపంట కాలంలో ఎక్కువగా చీడలకు, తెగుళ్ళకు గురి అయినది. దీని తదుపరి 1966లో ఇంటర్ నేషనల్ రైస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌నుంచి ఐ ఆర్-8 అనే రకం ప్రవేశపెట్టబడింది. ఐ ఆర్-8, మొట్టమొదటిసారి దాళ్వాపంట కాలంలో ప్రవేశపెట్టబడింది. ఎకరానికి 40 బస్తాలకు పైగా పంట పండి రైతుల ఆదరణ పొందినది. ఈ రకం మొదటి దశల సార్వాపంట కాలంలో కూడా కొద్ది ప్రాంతాలలో సాగులోకి వచ్చింది.

1968 లో అఖిలభారత సమన్వయాకృత వరి అభివృద్ధి పథకంవారు "జయ" అనే హెచ్చుదిగుబడినిచ్చే రకాన్ని మన రైతాంగానికి అందజేశారు, ఐ ఆర్-8 కన్నా జయ హెచ్చుదిగుబడి విస్తూ, వారంనుంచి 10 రోజులు ముందుగా కోతకు వస్తుంది మనరాష్ట్రంలో అధిక దిగుబడినిచ్చే పొట్టి వరిరకాలకు "జయ" నాంది పేసినదని చెప్పవచ్చు. ఈ రకం రాష్ట్రంలో నలుమూలలకు రైతుల మన్నన పొంది ఎక్కువ విస్తీర్ణంలో సారవా, దాళ్వా పంటకాలాలలో సాగు అవుతున్నది.

పొట్టిరకాల గుణగణాలు

పొట్టివరి రకాలు సంప్రదాయసిద్ధంగా అనాదినుంచి సాగులోవున్న పొడవు రకాలకన్నా అన్ని రకాల ఉష్ణతులలోను ఎక్కువ పంటనిస్తాయి సరియైన యాజమాన్యపు పద్ధతులను అనుసరించినప్పుడు పొట్టిరకాలు ఎక్కువ పంట పండుతాయి. ఒక యూనిట్ ధాన్యం పండించడానికి పొడవు రకాలకన్నా పొట్టిరకాలు సాగుచేస్తే ఖర్చు తక్కువఅవుతుంది. పొట్టిరకాలు సాగుచేయడంవల్ల ఎకరమైన పంటను పొందవచ్చు. పొడవు రకాలు పండించడంకన్నా పొట్టిరకాలు పండించడం హానికి తక్కువని చెప్పవచ్చు. పొట్టిరకాలు పండించడానికి ఎక్కువగా రసాయనికపు ఎరువులు కావలెననే సిద్ధాంతం నిజం కాదు. వీటిని పండించడానికి ఎరువే ప్రధానం కాదు, ఎరువును వాడే విధానం, అవరించే యాజమాన్యపు పద్ధతులు ముఖ్యం.

వేసిన ఎరువులను పొడవు రకాలకన్న పొట్టిరకాలు బాగా వినియోగించుకునే శక్తిగలవి. పొట్టిరకాలకు సహజసిద్ధంగా వరిలిగా నత్రజని ఎరువును వుపయోగించుకొనే శక్తి కలదు. హెచ్చు దిగుబడినిచ్చేపొట్టివరిరకాలు సుమారు100 సెంటీమీటర్లు ఎత్తు పెరుగుతాయి అంటే పొడవు రకాలకన్న 60-80 సెంటీమీటర్ల ఎత్తు తక్కువన్న మాట. ఆకులపొట్టిగను, నిటారుగను వుంటాయి ఆకులఅమరికకూడా ఒకదానికొకటి విడిపోకుండాకొని వత్తిలోవుంటాయి. హెచ్చుగా పిలకలు తొడిగి దుబ్బుచేస్తాయి. మొక్కమొత్తిలో కణుపులు అతి దగ్గరగా ఏర్పడడంవల్ల పిలకలు కుచ్చు మాదిరిగా వస్తాయి. "గింజలకు గడ్డికి" విస్తృతి సమాన ఒకటి వుంటుంది పొడవు రకాలలో 0-6 నుంచి 0-7 మాత్రమే వుంటుంది. పొట్టిరకాలకు రోజులోని వగటికాలంలోగల మార్పులకు మొక్క పెరుగుదలలో మార్పు వుండదు, అందుచేత నక్షత్రం-కాలాలతో ప్రమేయం లేకుండా ఎప్పుడైనా పొట్టిరకాలను నాటుకొని పండించే వీలున్నది.

పంకరపరచి కొత్తగా వుత్పత్తి చేసిన కొత్త పొట్టి వరి రకాలు, సూర్యరశ్మిని, నేలలోని పోషక పదార్థాలను అతిశక్తివంతంగా వినియోగించుకొని అధిక దిగుబడికి దోహదం చేస్తాయి మొక్క పొట్టగాను, నిటారుగాను, బలంగాను వుండడంవల్ల పైరు పడిపోదు. ఆకులు పొట్టిగను, నిటారుగాను వుండడంవల్ల మొక్కలన్నింటికి సూర్యరశ్మి పోకి పిలకలు బాగా తొడిగి దుబ్బు చేస్తాయి చదరపు మీటరు విస్తీర్ణంలో పిలకల సంఖ్య ఎక్కువ వుండడంవల్ల వెన్నులు కూడా అధికంగా వుండి ఎక్కువ పంట పండుతుంది

ఇతర పరిశోధనాంశాలు

వరి కోయడానికి 45 రోజుల ముందునుంచి వాతావరణం మబ్బులు లేకుండా నిర్మలమైన ఆకాశం వుంటే. పైరుకు వున్నట్లుగా సూర్యరశ్మి లభ్యంకావడంవల్ల హెచ్చు దిగుబడి వస్తుంది. ప్రతిరోజు సూర్యరశ్మి లభ్యమయ్యే కాలం మొక్కలకు తగ్గితే దిగుబడి తగ్గుతుంది. మబ్బులతోకూడిన వర్షాకాలంకంటె ఉష్ణోగ్రత హెచ్చుగాగల పొడి వాతావరణంలో హెక్టారుకు 2-3 టన్నుల ధాన్యం అధికంగా పండుతుంది. అందుచేతనే, దాళ్వా పంటలో సార్వా పంటకన్నా ఎకరా దిగుబడులు ఎక్కువ

పొట్టిరకాలలో కూడా రకానికి రకానికి, ఆకులద్వారా జరిగే "కిరణజన్యసంయోగక్రియ" లో వ్యత్యాసం కలదు, ఒకరకం అధిక దిగుబడినిచ్చే స్థోమత:

(i) పూర్తిగా పెరిగిన తర్వాత మొత్తం ఆకుల విస్తీర్ణం;
(ii) కిరణజన్యసంయోగక్రియను జరిపే శక్తి;
(iii) పిలకలు కొడగలశక్తి;
(iv) ఆకుల అమరిక (క్రింద ఆకులు నీడ బారకం);
(v) పంట పెరుగుదలకు తీసుకునే కాల వ్యవధిపైన ఆధారపడి వున్నది

పొట్టి వరి రకాలు ఉష్ణమండల ప్రదేశాలలో అనుకూల వాతావరణం వున్నప్పుడు హెక్టారుకు 10 టన్నుల ధాన్యం పండించడం సులభసాధ్యం, (అనగా ఎకరానికి నాలుగు టన్నుల ధాన్యం పైగా పండించవచ్చు) పొట్టి వరి రకాలను, పంటకు వేసే ప్రతి కిలోగ్రాము నత్రజనికి 12-30 కిలోగ్రాముల ధాన్యం దిగుబడి విచ్చుగలవు.

నిడుపాటి దంపసాగు చేయడంవల్ల తుత్తునాగం (డింకు) ధాతువు తప్ప, మిగిలిన పోషక పదార్థాలన్ని మొక్కకు సులభంగా లభ్యమవుతాయి. నీరు కట్టడంవల్ల తవుడు భూములలో ఉదజని సూచిక తగ్గుతుంది కాని, దంపసాగులో అట్లు గుణంగల భూములలో ఉదజని సూచిక పెరుగుతుంది.

సార్వాపంట కోసిన వెంటనే దాళ్వాసాగు చేయవలసి వున్నప్పుడు, మధ్యకాలంలో పొలం అరకట్టడం మంచిదికాదు. ఎండ మధ్యకాలంలో కూడా వరిపొలం నుంచి నీరు తీసివేసి, చేను అరకట్టరాదు.

ఈ విధంగా భూమిని అరకట్టడంవల్ల భూమిలోని నత్రజని ఆవిరి రూపంలో వృధాగా పోతుంది. మొక్కల పెరుగుదలకు ప్రధానంగా నత్రజని, భాస్వరం పొటాష్ అవసరం. హెక్టారుకు అయిదు టన్నుల ధాన్యం పంట నిచ్చే భూమినుంచి 100 కిలోగ్రాముల నత్రజని, 20 కిలోగ్రాముల భాస్వరం, 120 కిలోగ్రాముల పొటాష్ తీసుకొంటాయి.

సాధారణంగా చాలా భూములలో "పొటాషియం" లోపం లేదు మన్నుందు ఈ ధాతువు లోపం ఏర్పడవచ్చు. పేద్యపు నీటిద్వారాను. వరి గడ్డి వేయడంవల్లను కావలసిన పొటాష్ భూమికి అందుతూవుంటుంది. చాలా ప్రాంతాలలో భాస్వరం ఎరువులు అవసరమైనా, పంట దిగుబడికి ప్రధానమైనది నత్రజని ఎరువు. పల్లప్పుడు నత్రజని ఎరువులు మాత్రమే వాడి సాంద్ర వ్యవసాయం చేసే ప్రాంతాలలో భాస్వరం లోపం కనబడుతుంది. డెల్టా భూములకువేసిన మొత్తం నత్రజని ఎరువులో సుమారు సగభాగం మాత్రమే పంట వినియోగించుకొనడానికి అందుబాటులో వుండగా, ఇతర భూములలో పనికి తక్కువే పంటకు అందుబాటులో వుంటుంది. నత్రజని భూమిలోలోతు పొరల లోనికి నీటిలోపాటు ఇంకిపోవడంవల్ల, ఎక్కడకు ప్రాకపోవడంవల్ల, వినియోగించుకోలేని రూపంలోకి మారడంవల్ల వేసిన మొత్తం నత్రజని మొక్కలకు పూర్తిగా వినియోగపడదు, రసాయన ఎరువుల వాడకం పెరిగినకొలది సూక్ష్మధాతువుల లోపం క్రమంగా పెరుగుతుంది. చాలా భూములలో తుత్తునాగం (జింకు) ధాతులోపం కనబడి, ఉదజని సూచిక (PH) లో పరిణామం లేకుండా తుత్తునాగం (జింకు) ధాతులోపం డెల్టా భూములలో ఎక్కువగా కనబడుతుంది నత్రజని, భాస్వరం తరువాత తుత్తునాగం (జింకు) డెల్టా భూములలో వరిపంటకు పొటాష్‌కన్న ప్రధానమైన ధాతువు. తుత్తునాగం లోపాన్ని సరిదిద్దడానికి జింక్ సల్ఫేట్ లేక "జింకుక్లోరైడు" లేక "జింకు ఆక్సయిడు" వరిగడ మోతాదులో వాడవచ్చు. అల్లప్పుడు నీటి క్రింద నాగమ్యే డెల్టా భూములలో తుత్తునాగం లోపాన్ని సరిదిద్దడానికి విడుదపేసే భూమిని అరగట్టి కూడా ఈ లోపాన్ని కొంతవరకు సరిదిద్దవచ్చు.

అధిక దిగుబడినిచ్చే పొట్టివరిరకాలు హెక్టారుకు 12 టన్నుల వరకు (ఎకరానికి అయిదు టన్నులు) ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తోందగలదు. వరి ఆకుల విస్తీర్ణ సూచిక పెరిగినకొలది దిగుబడి పెరుగుతుంది. వరి ఆకుల విస్తీర్ణసూచిక అడవున్నప్పుడు అత్యధిక దిగుబడి లభిస్తుంది. వెన్ను ఒయటకు వచ్చేముందు (పొట్ట దశలో) వరి మొక్కలకు ఎక్కువ బొగ్గుపులుసు గాలి లభ్యమైతే వెన్నులోని గింజల సంఖ్య పెరుగుతుంది. వెన్ను బయటకు వచ్చిన తరువాత బొగ్గు పులుసుగాలి బాగా లభ్యమైతే పూర్తిగా నిండిన గింజల కారం పెరుగుతుంది

పొట్టి వరి రకాలలో 130-140 రోజుల పంట కాలంగల రకాలు ఎక్కువ దిగుబడిని ఇవ్వగలవు.

క్రొత్త పొట్టి వరి రకాలు, హెచ్చు దిగుబడినిచ్చే శక్తి కిలోగాటు చీడపీడలను తట్టుకొనగల శక్తి, మంచి గింజ నాణ్యత, హెచ్చుపాళ్ళలో మాగస కృత్తులు కలిగివుండడం, వాతావరణంలో విమార్పులు, వర్షాభావం తట్టుకొనగల శక్తి మొదలగు గుణాలుగల రకాలను తయారుచేయడానికి కృషి జరుగుతున్నది. 100 రోజులు మాత్రమే కాలపరిమితి గలిగి అత్యధికమైన దిగుబడి నివ్వగల మంచి రకాల ఉత్పత్తికికూడా కృషి జరుగుతున్నది. హెచ్చు దిగుబడినిచ్చే పొట్టి వరి రకాలవే సాగు చేయాలి. ఇదే రైతు ధ్యేయమై వుండాలి.

పాడి పంటలు

పదార్థాలను అతిశక్తివంతంగా వినియోగించుకొని అధిక దిగుబడికి దోహదం చేస్తాయి మొక్క పొట్టగాను, నిటారుగాను, బలంగాను వుండడంవల్ల పైరు పడిపోదు. ఆకులు పొట్టిగను, నిటారుగాను వుండడంవల్ల మొక్కలన్నింటికి సూర్యరశ్మి పోకి పిలకలు బాగా తొడిగి దుబ్బు చేస్తాయి చదరపు మీటరు విస్తీర్ణంలో పిలకల సంఖ్య ఎక్కువ వుండడంవల్ల వెన్నులు కూడా అధికంగా వుండి ఎక్కువ పంట పండుతుంది

ఇతర పరిశోధనాంశాలు

వరి కోయడానికి 45 రోజుల ముందునుంచి వాతావరణం మబ్బులు లేకుండా నిర్మలమైన ఆకాశం వుంటే. పైరుకు వున్నట్లుగా సూర్యరశ్మి లభ్యంకావడంవల్ల హెచ్చు దిగుబడి వస్తుంది. ప్రతిరోజు సూర్యరశ్మి లభ్యమయ్యే కాలం మొక్కలకు తగ్గితే దిగుబడి తగ్గుతుంది. మబ్బులతోకూడిన వర్షాకాలంకంటె ఉష్ణోగ్రత హెచ్చుగాగల పొడి వాతావరణంలో హెక్టారుకు 2-3 టన్నుల ధాన్యం అధికంగా పండుతుంది. అందుచేతనే, దాళ్వా పంటలో సార్వా పంటకన్నా ఎకరా దిగుబడులు ఎక్కువ

పొట్టి రకాలలో కూడా రకానికి రకానికి, ఆకులద్వారా జరిగే "కిరణజన్యసంయోగక్రియ" లో

శ్రీ గోనా రామారావు

(రిటైరు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్)

వ్యత్యాసం కలదు, ఒకరకం అధిక దిగుబడినిచ్చే స్థోమత:

(i) పూర్తిగా పెరిగిన తర్వాత మొత్తం ఆకుల విస్తీర్ణం;
(ii) కిరణజన్యసంయోగక్రియను జరిపే శక్తి;
(iii) పిలకలు కొడగలశక్తి;
(iv) ఆకుల అమరిక (క్రింద ఆకులు నీడ బారకం);
(v) పంట పెరుగుదలకు తీసుకునే కాల వ్యవధిపైన ఆధారపడి వున్నది

పొట్టి వరి రకాలు ఉష్ణమండల ప్రదేశాలలో అనుకూల వాతావరణం వున్నప్పుడు హెక్టారుకు 10 టన్నుల ధాన్యం పండించడం సులభసాధ్యం, (అనగా ఎకరానికి నాలుగు టన్నుల ధాన్యం పైగా పండించవచ్చు) పొట్టి వరి రకాలను, పంటకు వేసే ప్రతి కిలోగ్రాము నత్రజనికి 12-30 కిలోగ్రాముల ధాన్యం దిగుబడి విచ్చుగలవు.

నిడుపాటి దంపసాగు చేయడంవల్ల తుత్తునాగం (డింకు) ధాతువు తప్ప, మిగిలిన పోషక పదార్థాలన్ని మొక్కకు సులభంగా లభ్యమవుతాయి. నీరు కట్టడంవల్ల తవుడు భూములలో ఉదజని సూచిక తగ్గుతుంది కాని, దంపసాగులో అట్లు గుణంగల భూములలో ఉదజని సూచిక పెరుగుతుంది.

దంపసాగులో నీరు కట్టడంవల్ల కొన్ని భూములలో మొక్కలకు ప్రధానంగా కావలసిన నత్రజని, భాస్వరం, ఇనుము సిరికా మొదలైన పోషక పదార్థాలు ఎక్కువగా విడుదలయినప్పటికి, కొన్ని ఇతర పదార్థాల సాంద్రత హెచ్చుగా వుండడంవల్ల విడుదలైన పోషక పదార్థాలు మొక్కలకు లభ్యంగాని స్థితిలో వుంటాయి వరిపైరు ఊడ్చడానికి ముందుగా 15-20 రోజులు ముందు నీరు పెట్టి బాగా మురగదమ్ము చేయడంవల్ల వరిపైరు పెరుగుదలకు ఎక్కువ ప్రయోజనకరం.

అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శన: ఒక సమీక్ష

కేంద్ర లలితకళా అకాడమి ఆధ్వర్యాన ఢిల్లీలోని రవీంద్రభవన్‌లో ఇటీవల రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ మూడవ అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శన ప్రారంభించారు. అదే అవరణలో రంగురంగుల షామియానాలక్రింద సెమినార్ కూడా జరిగింది.

ఈ సెమినార్‌కు దేశంలోని నలుమూలల నుంచి సుమారు 125 మంది ప్రతినిధులు హాజరైనారు. ఇందులో చిత్రకారులు, కళాసమర్థకులు కళా చరిత్రకారులు పాల్గొన్నారు ఈసారి ప్రజలు కూడా విరివిగా పాల్గొనే అవకాశం లభించింది. రెండురోజులపాటు జరిగిన ఈ సెమినార్‌లో నేడు చిత్రకారులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించారు. అని ప్రతి చిత్రకారుడు వాస్తవంగా ఎదుర్కొంటున్న సమస్యలవడం చాలా హర్షించదగ్గ విషయం.

కాని, మొదటివారిగా అకాడమీ స్థాయిలో చిత్రకళను విద్యా విధానంలో ఒక భాగంగా ప్రవేశపెట్టాలని, పాఠశాలలో కూడా ప్రారంభించాలని సూచించడం కొంచెం ఆశ్చర్యాన్ని కలిగించింది

జపాన్ వంటి దేశాలలో చిత్రకళ, సంగీతం ప్రాథమిక పాఠశాలలనుంచి ప్రారంభం అవుతున్నవి. మన దేశంలో కూడా అలాంటి మార్గం అనుసరించాలని ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నట్టున్నారు. ఈ మార్గం గుర్తింపువల్ల ఫలితం ఏదైనా చిత్రకళ తక్కువని రూపుందులు దిద్దుకుంటుందనే ఆశిద్దాం.

ఈ అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శన రవీంద్ర భవన్‌లోను, సమీపంలోని భవన్స్ భవన్‌లోను ఏర్పాటు చేశారు. ఇందులో 25 దేశాలు పాల్గొన్నవి. ఇందులో ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, జపాన్, జర్మనీ, నెదర్లాండ్స్, ఇండియా, హంగరీ పోలాండ్ యుగోస్లావియా ప్రదానంగా అమెరికాకు చెందిన మెట్రో స్ట్రిలర్-ఫ్రాన్సుకు చెందిన ఫాంటస్ట్రాలన్, మెక్సికోకు చెందిన జవాలియోపాజు బ్రెజిలకు చెందిన వాల్టర్ జనీవి, భారతదేశానికి చెందిన వి. ఆర్. అంబేద్కర్ వ్యాయ విశేషంగా వ్యవహరించారు.

ఈ ప్రదర్శనలో మనం వదగ్గ విషయం-సాంకేతికంగా పుంగిమించిన దేశాలు చిత్రకారులు కూడా రకరకాల టెక్నిక్‌లు ఉపయోగించారు. ముఖ్యంగా గ్రావిక్స్‌లో స్కాట్లాండ్ స్విడ్జర్‌లాండ్, జర్మనీ చిత్రాలు అద్భుతంగా వున్నాయి. వారు చూపిన అకళాకౌశలానికి ముగ్ధులుకావాలి. ఒక్కటు కూడా వుండరంటే-అది ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

కాని ఫ్రాన్స్ విభాగం మాత్రం చాలా ఆశాభంగాన్ని కలిగించిందని చెప్పాలి. ఆ దేశ స్థాయికి తగిన చిత్రాలు రాలేకపోవడానికి కారణం అర్థంకాలేదు. ఎదుటవారు జపాన్ చిత్రకారులు "అక్రిలిక్" పైలో చిత్రించిన చిత్రాలు ఆకర్షణీయంగా వున్నాయి

కొందరు ప్రఖ్యాత భారతీయ చిత్రకారుల చిత్రాలు లేకపోవడం కొంచం నిరాశకలిగించినా, మొత్తంమీద భారతీయ చిత్రకళ, శిల్ప విభాగం బాగున్నవి. వీటి నన్నిటిని పరిశీలించిన తర్వాత ఒక విషయం స్పష్టంగా కనిపించింది. ఆధునిక చిత్రకళనుంచి మనవాడు తిరిగి వాస్తవిక చిత్రకళను అద్భుతమైన రూపురేఖలు దిద్దుతూ చిత్ర విచిత్రమైన ప్రయోగాలతో సత్ఫలితాలను సాధిస్తున్నాడు.

శ్రీ బల్‌బీర్ సింగ్ రాయి, చెక్కలతో పలచిన శిల్పం, శ్రీ ఈశ్వర్ నాగర్, శ్రీ సంతాన్‌రాజ్, శ్రీ రామచంద్రన్, శ్రీ యాదగిరిరావు, శ్రీ పి టి రెడ్డి, శ్రీ జయరామ్ ఎకెల్, శ్రీ దీకిన్ది, శ్రీ భూపేన్ ఖారీ మొదలైనవారి చిత్రాలు చాలా బాగున్నాయి

ఈ మూడవ అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శన సమకాలిక కళ ఎరిశీలనకు సవ్యగాహనకు చక్కని అవకాశాన్ని కల్పించింది.

—శ్రీమతి ఎస్. ఎస్. వినోద్

జీవితాన్యం

రచయిత విజ్ఞప్తి

కడచిన 40 సంవత్సరాలుగా నేను వివిధ వ్యాసాలు, సేకరించిన సమాచారం — ప్రచురించ వలసినవి — ప్రచురించవలసినవి — సమిమిచి రేపో పుస్తకాలుగా వెలువరించాలని అభిలషిస్తున్నాను.

వారులు, బంధుమిత్రులు, స్టేట్ బ్యాంకి అఫ్ ఇండియావారి సహాయంతో ఇంతవరకు రెండు గ్రంథాలు వెలువడ్డాయి అవి "పైలారదేవ"(1973) లో ప్రచురింపబడింది అమ్మకమైనది) రెండవది-గురీగుంపా (1974). తెలుగు కన్నడ ఉర్దూ సమిళిత ప్రకారమిమి ఎరిపోరకం అభిప్రాయం ఎకారమిమి ఈ రెండు గ్రంథాలు పునర్ముద్రణ కాస్త ప్రతిపత్తిలను ఎరిపోవడమే. భారతదేశాన్ని గురించి ఆంధ్రదేశాన్ని గురించి తెలుసుకోగోరేవారికి అత్యంత ఉపయుక్తమైన, ప్రామాణిక గ్రంథాలని విశ్వాసపడుతున్నది. పొయోలోనోహా పైలారా దేవతను (బుందోదా) గురించి కాకతి, రేణుకదేవత (ఎల్లమ్మ, ఏకవీర)లను గురించి నేనిచ్చిన వివరాలు అపూర్వమైనవిగా పరిగణింపబడ్డాయి.

ప్రస్తుతం రెండు పుస్తకాలు ముద్రణకు సిద్ధంగా వున్నాయి. వీటిలో ఒకటి కవ్వాలులకు, పెద్దలకు మాత్రమే ఉద్దేశింపబడింది దీనికి 10 వేల రూపాయలు కావాలి.

ఈ సందర్భంలో నేను ఇంకా కొన్ని ప్రాంతాలను సందర్శించవలసివున్నది వివిధ తరగతులకు చెందిన ప్రజలను కలుసుకోవాలి. సమకాలిక సమాజానికి ఈ గ్రంథం ఎంతో అవసరమైనది.

అందువల్ల కళా సంస్కృతులలోను, ప్రాచీన విశేషాలలోను ఆసక్తిగల వారు రెండు నెలల పాటు ఒక ప్లాష్ కెమె

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో దుర్భిక్ష నివారణకు సహాయ కృషి

తక్కావీ ఋణాలకు, నీటి వనరుల నిర్వహణకు నిధుల మంజూరు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— రాష్ట్రంలో అనావృష్టివల్ల దుర్భిక్షపరిస్థితి నెలకొనడం వల్ల జిల్లాలలో మంచినీటి సరఫరాకు, ఇరిగేషన్ వనరుల నిర్వహణకు అధికారయంత్రాంగాన్ని పటిష్టం చేసే నిమిత్తం ప్రభుత్వం తగు చర్యలు తీసుకొన్నట్లు నేటి ఉదయం ఇక్కడ వత్రికా విలేకరులు సమావేశంలో రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి తెలియజేశారు.

తక్కావీ ఋణాలు ఇవ్వడానికి సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికి నిధులు కూడా కేటాయించినట్లు ఆయన వ్రకటించారు.

శ్రీకాకుళం జిల్లాలోని అరు తాలూకాలు దుర్భిక్ష స్థితిని ఎదుర్కొంటున్నవని, అవి ఇచ్ఛాపురం, టెక్కలి, సోంపేట, పర్వీపట్నం, పాలకొండ, సాలూరులని, ఈ ప్రాంతాలలో తక్కావీ ఋణాలకు 25 లక్షలు, సహాయ కార్యక్రమాలకు 2.20 లక్షల రూపాయలు కేటాయించారని ఆయన చెప్పారు.

పట్నూత్ర పథకం ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకించి 5.7 లక్షల రూపాయలను ఇచ్చుచేయడానికి ప్రభుత్వం అనుమతించినట్లు మంత్రి చెప్పారు.

విశాఖపట్నం జిల్లాలోని అయిదు తాలూకాలు-పీలువిపట్నం, విజయనగరం, శృంగవరపుకోట, యలమంచిలి, అనకాపల్లి ప్రాంతాలు దుర్భిక్షానికి గురైనవని, సహాయ కార్యక్రమాలకు 12.22 లక్షల రూపాయలు, ఇరిగేషన్ వనరుల నిర్వహణకు 11.50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

కృష్ణా జిల్లాలోని నూజివీడు తాలూకా కూడా దుర్భిక్షానికి గురైందని, ఈ ప్రాంతానికి 7.0 లక్షలు మంజూరుకాగా, 3.6 లక్షలు మాత్రమే విడుదలైందని, ఈ సొమ్ము ఇచ్చు కాగానే మిగిలినది విడుదల కాగలదని మంత్రి చెప్పారు.

చిత్తూరుజిల్లాలో కూడా వాతావరణ పరిస్థితులు సంతృప్తికరంగా లేవని, తక్కావీ ఋణాలు ఇవ్వడానికి అయిదు లక్షలు మంజూరైనవని ఆయన తెలిపారు.

అంతేకాకుండా మంచినీటి సరఫరా నిమిత్తం తిరుపతికి 50 వేల రూపాయలను, బంగారుపాలెం తాలూకాకు మరొక 50 వేల రూపాయలను, జిల్లాలో అవసరమైన ప్రదేశాలలో బావుల త్రవ్వకానికి కట్టెర లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి తెలియజేశారు.

చిత్తూరు జిల్లాకు రెవిన్యూ బోర్డు సభ్యులలో ఒకరిని ఎంపామని, నెల్లూరు జిల్లాలోని రాపూరు గూడూరు తాలూకాలను కూడా ఎక్కిరించవలసిందిగా ఆయనకు అడిశించామని శ్రీ నరసారెడ్డి చెప్పారు. ఈ మండలాలలో మంచినీటి సరఫరా పథకాలను చేపట్టవలసిందిగా కలెక్టర్లకు ఉత్తరువు ఎంపామని ఆయన అన్నారు.

కర్నూలు జిల్లాలోని ప్రోణాదలం తాలూకానుంచి మంచినీటి ఎద్దడి ఏర్పడినట్లు వీర్తాదులు వస్తాయని నిధులు మంజూరయ్యేలోగా అవసరమైన ప్రదేశాలలో మంచినీటి పథకాలకు గు చర్యలు తీసుకోవలసినంతగా జిల్లా కలెక్టరును ఆదేశించామని మంత్రి ప్రకటించారు. ప్రోణాదలంలో నీటి సరఫరాకై లారీలు ఉపయోగించాలని కలెక్టరుకు సూచించినట్లు ఆయన తెలిపారు.

వరంగల్ నల్గొండ జిల్లాలలో నీటి ఎద్దడి లేదని మంత్రి చెప్పారు.

ఆర్మీ ఆర్డినెన్స్ కోర్ ద్విశతజయంతి ఉత్సవాలు

హైదరాబాద్‌లో నేడే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ఉగాదినుంచి కోలాహలంగా జరగనున్న ప్రపంచతెలుగు మహాసభల గురించి ఒకవైపు ఉధృత ప్రచారం జరిపిస్తుండగా, ఇక్కడే మరొక వైపు అతిముఖ్యమైన ఉత్సవం జరుపుకుంటున్న సైనికులు ఏ ప్రచారం లేకుండా తమ ఉత్సవ కార్యక్రమంలో నిమగ్నమై వున్నారు. ఈ ఉత్సవాలలో ఇంగ్లాండ్ సైనిక సిబ్బంది ప్రధానాధికారి, బ్రిటిష్ సైనిక సిబ్బంది ప్రధానాధికారి, బ్రిటిష్ నాయుడు దళాల డైరెక్టర్ జనరల్ కూడా పాల్గొంటున్నారు.

ఔషధాలు ఆహార ధాన్యాలు, వాహనాలకు ఇంధనతత్వం, యుద్ధంలోని సైనికులకు కావలసిన సర్వసామగ్రి సమకూర్చి, అవసరమైనప్పుడు వారికి వాటిని సరఫరా చేయడానికి సైన్యంలో "ఆర్మీ ఆర్డినెన్స్ కోర్స్" అనే విభాగం వుంది. ఈ విభాగం ద్విశత జయంతి ఉత్సవాలు రేపటినుంచి పదవ తేదీవరకు జరగనున్న దృష్ట్యా సైనికులు ఆ ఉత్సవాలకు సమాయత్తమవుతున్నారు.

ఈ సందర్భంగా 10వ తేదీన "బడగానా" జరుగుతుంది. బడగానా అంటే అన్ని హోదాలవారు తరతమ భేదాలు లేకుండా కలసి భోజనంచేస్తారు. సైన్యంలో ఇది చాలా అరుదుగా జరుగుతుంది.

కర్ణాటక కాపలమంత్రులలో ఆరోగ్య మంత్రి శ్రీ సిద్ధవీరప్ప ఏప్రిల్ అయిదవ తేదీన మాట్లాడుతూ తమ రాష్ట్రంలో వెయ్యి పైగా జనాభావున్న మొత్తం 6 831 గ్రామాలలో 6 977 గ్రామాలకు ఇప్పటికీ అన్ని వత్తి సౌకర్యాలు లేవని ప్రకటించినట్లు బెంగళూరు వార్త.



న్యూఢిల్లీలో జరిగిన శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయ్ జయంత్యుత్సవానికి అధ్యక్షత వహించిన రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దిన్ అలీ అహ్మద్ ఆయన భార్యా చిత్రానికి పూలమాల వేస్తున్నప్పటి ఫొటో

బేషరతుగా నాంఫెన్ స్వాధీనం సంభవమా?

తిరుగుబాటు దళాలు రాజధాని సమీపానికి వస్తున్న దృష్ట్యా అధికారుల సమాలోచనలు

నాంఫెన్, ఏప్రిల్ 6— ఖ్మేర్ రూజ్ దళాలు నగరాన్ని దేవరకుగా స్వాధీనం చేయడానికి సంబంధించిన అవకాశాలను గురించి ఇతర నాంఫెన్ నాయకులతో కంబోడియా తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సోఖంఖాయ్ చర్చలు ప్రారంభించినట్లు విశ్వసనీయమైన రాజకీయ వర్గాల ద్వారా నే దిక్కడి తెలిసింది.

అయితే, ఆ చర్చల వివరాలు అవర్గాలు వెంటనే తెలియలేదు.

ఖ్మేర్ రూజ్ దళాలు నాంఫెన్ చుట్టుపొగిమనం కొనసాగిస్తున్న సమయంలో ఈ చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది.

ఖ్మేర్ రూజ్ దళాలు నేడు నాంఫెన్ రక్షణ స్థావరాలపై వరుసగా, ఉత్తర, దక్షిణ దిశల నుంచి దాడులు తీవ్రం చేసినట్లు యుద్ధరంగం నుంచి అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

పోరాటంలో ప్రభుత్వ దళాలకు చెందిన 17 మంది సైనికులు చనిపోయారు. మరి 96 మంది గాయపడ్డారు. నాంఫెన్‌కు ఎగువగా కంబోడియా వైమానిక దళానికి చెందిన విమానాన్ని ఖ్మేర్ రూజ్ దళాలు కూల్చివేశాయి.

ఇదిలా వుండగా నాంఫెన్‌లోని తమ సిబ్బందిని అమెరికా దౌత్య కార్యాలయం తరలించడం కొనసాగిస్తున్నది.

వియత్నాం కోస్తాలో సప్తమ నౌకాదళం

సైగాన్, ఏప్రిల్ 6 — వియత్నాం తీరంలో అమెరికా నేడు సప్తమ నౌకా దళాలను పెద్ద ఎత్తున కేంద్రీకరిస్తున్నది. వాటిలో విమాన వాహక నౌకలు, యుద్ధ డిస్ట్రాయర్లు అనుసీకర్స్ను, నేల మీద ప్రయాణంచేసే నౌకలు మెరైన్ దళాలు వున్నాయి

అణుశక్తి నౌకతోసహా మరి మూడు విమాన వాహక నౌకలు వియత్నాంకు కొద్ది దూరంలో ఉన్నాయి.

కేరళలో పోటీ ముస్లింలీగ్ ఏర్పాటు

కోజికోడ్, ఏప్రిల్ 6— కేరళ ముస్లిం లీగ్‌లో వ్యతిరేకవర్గానికి చెందిన సభ్యులు నేడు తెల్లిచెరీలో సమావేశమై శ్రీ ఎం కె. హజా నాయకత్వాన పోటీ ముస్లిలీగ్ ఏర్పాటు చేశారు.

కేరళ అధికార పక్షం పార్టీల ఉత్తరేగింపు

త్రివేంద్రం, ఏప్రిల్ 6— రాష్ట్రవ్యాప్తంగా తమ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంలో త్రివేంద్రంలో నేడు యునైటెడ్ ఫ్రంట్ పార్టీలు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపాయి.

కాంగ్రెసు ఆర్.ఎస్.పి. పి.ఎస్.పి. పి.ఎస్.పి (ఎస్) ముస్లింలీగ్, సి.పి.ఐ వలంటీరు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ నినాదాలు చేశారు

హోంమంత్రి శ్రీ కరుణాకరన్, కె.పి.సి.సి అధ్యక్షుడు ఆంటోనీలు కాంగ్రెసు వలంటీర్లకు నాయకత్వం వహించారు.

క్రిమినల్ కోర్టువద్ద న్యాయవాదిపై దౌర్జన్యం

నగర క్రిమినల్ కోర్టు ఆవరణలో న్యాయవాది శ్రీ కె. రామకర్మపై కొంతమంది నేడు దౌర్జన్యం జరిపి కళ్ళజోడు, 100 రూపాయల నగదు దోచుకున్నారు.

ఆ న్యాయవాది మిర్‌చౌక్ పోలీసుస్టేషనులో శ్రీ జ్యోతిరావు, మరికొందరిపై ఫిర్యాదు చేశారు.

నగరంలో ఒక న్యాయవాదిపై ఈ విధంగా దౌర్జన్యం జరగడం ఇదే మొదటి సారి. ఈ సంఘటన న్యాయవాదులలో ఆందోళన కలిగించింది.

జంటనగరాల వార్తలు

14 న అంబేద్కర్ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 7— డాక్టర్ అంబేద్కర్ 8 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 వ తేదీన ఊరేగింపు జరిపి అమరస్థానానికి పూలమాలలు వేయాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల హక్కులు రక్షణ సంఘం కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది. నిజామ్ కళాశాల నుంచి ప్రారంభమై టాంక్‌బండ్ వరకు ఊరేగింపు జరుపుతారు.

సాయంత్రం అరుగంటలకు పబ్లిక్ గార్డెన్స్‌లో బహిరంగసభ జరుపుతారు.

శాంతిమండలంగా హిందూమహా సముద్రం

అలీన రాజ్యాల విదేశాంగ మంత్రుల సభ పరిశీలించగలదని శ్రీ చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచే విషయమై ఈ ఏడాది లిమాలో జరగనున్న అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం పరిశీలించగలదని విదేశాంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు లోకసభలో చెప్పారు

హవానాలో జరిగిన అలీన దేశాల బ్యూరో సమావేశం ముగింపుపై ఒక ప్రకటనచేస్తూ హిందూమహాసముద్రంలో ఏర్పడిన పరిస్థితి నానాటికి అధ్వాన్నమౌతున్న దృష్ట్యా దాన్ని శాంతిమండలంగా వుంచాలన్న సమితి ప్రకటనను గట్టిగా అమలుజరపాలని హవానా సమావేశం ఉద్ఘాటించింది.

ఎశియా ఆఫ్రికా, పసిఫిక్ కార్యాలయ, ఇండో-చైనా, హిందూ మహాసముద్రం వంటి ప్రధాన సమస్యలపై లోగడ జరిగిన మహాసభలలో అలీన దేశాలు ఆమోదించిన విధానాలను హవానా సమావేశం పునరుద్ఘాటించినట్లు ఆయన చెప్పారు

సైప్రస్ ప్రభుత్వం ప్రజలచట్ల హవానా ప్రకటనకు పూర్తి మద్దతు, సామరస్యతతోడా వ్యక్తపరిచారు

దుర్భాకమణద్వారా ఇజ్రాయెల్ ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అరబ్ మిత్రులు సాగిస్తున్న పోరాటంపట్ల హవానా సమావేశం పూర్తి సంఘీభావాన్ని ప్రకటించినట్లు శ్రీ చవాన్ చెప్పారు.

ఇండియాతోసహా వర్ధమాన దేశాల విదేశ ఋణాల చెల్లింపుల సమస్యపై ఆదిత్య వాతావరణపై విద్యుత్తమైన చర్యలను రూపొందించవలసిన అవసరత కలదని శ్రీ చవాన్ అన్నారు.

భారత్ హెవీప్లేట్స్ కార్మికుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 7— తమ కోర్కెలు సాధించుకు ప్రభుత్వ భారత్ హెవీ ప్లేట్స్ సంస్థలోని కార్మికులు రాజీ సంప్రతింపుల విషయం కావడంతో నేటినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

కోనసీమ చెల్లించాలని, క్యాంటీన్‌లో అమ్మే ఆహార వస్తువుల ధరలు తగ్గించాలని, డిపార్ట్‌మెంటల్ ప్రొమోషన్లు చేయాలని వారు ప్రధానంగా కోరుతున్నారు.

సుమారు 400 మంది సాధారణ శిక్షణ కార్మికులు నేడు పనులకు హాజరు కాలేదు. పెక్కుమంది గుమస్తాలు కూడా పనికి హాజరు కాలేదు. ప్రత్యేక పోలీసు దళాన్ని స్థానిక పోలీసులను కాపలా వుంచారు.

తెలుగు మహాసభల సందర్భంగా సన్మానాలు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఈనాడు, రాష్ట్రాలలో ఖ్యాతిగాంచిన తెలుగు నాయకులను సన్మానించడానికి నిశ్చయించారు

కార్యనిర్వహణ మండలి అధ్యక్షులు మంత్రి శ్రీ మంగళి వెంకట కృష్ణారావు నేడు వత్రికా ప్రతినిధులకు ఈ విషయం తెలియజేస్తూ, తెలుగు సాహిత్యంలోను, భాషా సంస్కృతి, ఎత్తకారధనలు గ్రంథాల యోదయం, చరిత్ర, సంస్కృతి, చిత్రకళ, శిల్పాలు నృత్యం నాట్యం, తెలుగు చిత్ర రంగం, విజ్ఞాన శాస్త్రం, సంఘసేవ సంగీతం, బాలసాహిత్యం రంగాలలో విశేష కృషిచేసిన ప్రముఖులను సన్మానిస్తారని పేర్కొన్నారు

సన్మానితులలో డాక్టర్ పర్వేల్లి రాధాకృష్ణ, వి.ఎస్.రమా అవధానులు అయ్యంగార్, నీలం సంజీవరెడ్డి, ఆచార్య రంగా మొదలైన జాతీయ నాయకులు, కడపకోటి రెడ్డి, తిరుమల వెంకటరాయలు, మాడుపుల సరవీరరాఘవరావు, రావి నారాయణరెడ్డి, కోటగిరి వెంకట కృష్ణారావు, జి.వి. పున్నయ్య శాస్త్రి మొదలైన ఆంధ్రమహాసభ నాయకులు వున్నారు

కవులలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మొదలుకుని 18 మంది కవి పండితులు వున్నారు.

శ్రీశ్రీ అహ్వానాన్ని తిరస్కరించడం వల్ల వారి పేరు చేర్చలేదని శ్రీ మండలి వెంకటకృష్ణారావు తెలియజేశారు

వత్రికా రచనలో విశిష్టమైన సేవ చేసిన ఎం. చలపతిరావు వార్త వెంకటేశ్వరావు, గోరాశాస్త్రి ఇందుగంటి సుబ్రహ్మణ్యం సన్మానితులలో వున్నారు

వైద్య శాస్త్రంలో అపూర్వ పరిశోధనలు చేసిన డాక్టర్ సూరిశెట్టి వెంకటం, డాక్టర్ వి ఆర్. రావు డాక్టర్ యు. రామలింగస్వామి, డాక్టర్ పి. కేశవేశ్వరమ్, డాక్టర్ కె. ఎల్. రావు డాక్టర్ రావాడ సత్యనారాయణ. ఆచార్య కె వెంకటేశ్వర్లు సన్మానితులలో వున్నారు.

విశిష్టమైన నాటకరచన చేసినవారిలో శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ గోరా మొదలైన వారున్నారు.

సంగీతంలో నోరి నాగభూషణం, బాలమురళీకృష్ణ, ఈమని శంకరశాస్త్రి షేక్ చిన్నమౌలా, శ్రీమతి సుశీల, చిట్టిబాబు ప్రభృతులకు సన్మానం జరుగుతుంది

బాలల కోసం జీవితం ధారపోసిన శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి న్యాయపతి కామేశ్వరీదేవికి సన్మానం జరుగుతుంది

క్రీడారంగంలో జాతీయ స్థాయిలో ఖ్యాతిగాంచిన క్రీడాకారులకు ప్రత్యేకంగా సన్మానం జరుగుతుంది

పరిశోధనల సందర్భంగా విద్యార్థులకు జరిపిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో బహుమతులు గెలుచుకున్న 440 మందికి ప్రశంసా పత్రాలు అందచేస్తారు. వీరిమధ్య ప్రత్యేక పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందినవారికి పరిశోధన పరిషత్తు బహుకరిస్తారు.

చిత్రకళకు చేకూరి సత్యనారాయణ కౌశిక రామమోహనశాస్త్రి ఎ. పైడిరాజు, కృష్ణారెడ్డి (వారిసీ) ఎస్ వి. రామారావు (అమెరికా) పి టి రెడ్డి, పద్మశ్రీదేవ్ కె. రాజయ్య మొదలైన వారికి సన్మానం జరుగుతుంది

నృత్యంలో నటరాజ రామకృష్ణ, కుమారి యామిని కృష్ణమూర్తి, పద్మనాభం సత్యనారాయణశర్మ ప్రభృతులు సన్మానితులలో వున్నారు.

నటనలో బసవరాజు సుబ్బారావు, పిశపాటి నరసింహమూర్తి, ఎం.వి. వంగవేశ్వరం, వి. రాజేశ్వరి, ఆకేటి పూర్ణిమ, ఎన్ వేణుగోపాల్ సి నాగభూషణం మొదలైన వారికి సన్మానం జరుగుతుంది.

"శాంతిమండలంగా హిందూమహాసముద్రం"

పరిస్థితి చేయిజారకముందే సమస్యను పరిష్కరించాలి"

ప్రధానికి శ్రీ కృపలానీ, శ్రీ అద్వానీల విజ్ఞప్తి

అహ్మదాబాదు, ఏప్రిల్ 6— శ్రీ మురార్జీ దేశాయ్ రేపటి నుంచి ప్రారంభించే ఆమరణ నిరశనదీక్షవల్ల కలిగే పరిణామాలను గురించి హెచ్చరించి, పరిస్థితులు చేయి జారకముందే అయినా తోడ్పాటునివ్వాలని ప్రధానికి రాయవలసిందిగా ఆచార్య కృపలానీ, జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ నేడు ప్రధాని శ్రీమతి గాంధిని కోరారు.

అత్యయిక స్థితి వ్యతిరేక దినం సందర్భంగా గుజరాత్ లోకసంఘర్ష సమితి ఏర్పాటు చేసిన విన్న పదములలో ప్రసంగిస్తూ వారు ఈ విషయం చెప్పారు.

అత్యయిక స్థితి వ్యతిరేక దినం సందర్భంగా గుజరాత్ లోకసంఘర్ష సమితి ఏర్పాటు చేసిన విన్న పదములలో ప్రసంగిస్తూ వారు ఈ విషయం చెప్పారు.

దేశంలో అరాజకం ప్రబలి హింసాకాండకు రక్తపాతానికి దారి తీస్తుందని, ఎక్కువ కాలం ఆమె ప్రభుత్వం కొనసాగడం అసాధ్యమౌతుందని వారు శ్రీమతి గాంధిని హెచ్చరించారు.

వర్షాకాలానికి ముందే గుజరాత్ లో ఎన్నికలకు ఉత్తర్వు ఇవ్వాలన్న శ్రీదేశాయ్ కోర్కెను అంగీకరించవలసిందని వారు కోరగా, ఆ రెండు పదవులలో ప్రసంగించిన భారతీయ లోక్‌దళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ పీలూమోడి ప్రజా ఉద్యమం ప్రారంభించాలని, కేంద్రంలో ప్రభుత్వం వున్న ప్రభుత్వాన్ని పడగొట్టేవరకు ఆందోళన కొనసాగించవలసిందని విద్యార్థులను, యువకులను ఆయన కోరారు

గవర్నరుకు మెమొరాండం

లోక సంఘర్ష సమితి కన్వీనర్ శ్రీ వి కె మజుందార్ నాయకత్వాన కొంతమంది ఆ సమితి సభ్యులు నేటి మధ్యాహ్నం రాష్ట్ర గవర్నరు శ్రీ కె కె విశ్వనాథన్‌ను కలుసుకుని రాష్ట్రపతిపాలన రద్దుచేసి మే నెలఖరులో ఎల్ అసెంబ్లీకి ఎన్నికల జరపాలన్న తమ కోర్కెను తెలియజేసి వినతిపత్రాన్ని సమర్పించారు

"చోగ్యాల్‌ను తొలగించాలి"

భారత ప్రధానికి సిక్కిం కాంగ్రెసు నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 6— చోగ్యాల్‌ను వెంటనే తొలగించాలని. సిక్కిం గడ్డలను రద్దుచేయాలని కోరుతూ ప్రధానికి, పరిశీలకుడు మంత్రికి సిక్కిం కాంగ్రెసు నేడు టెలిగ్రాములు పంపింది.

గత రెండు రోజులుగా గ్యాంగ్టక్, సిక్కింలోని ఇతర పట్టణాలలో బహిరంగ సభలు జరిపి చోగ్యాల్ వ్యవస్థను రద్దు చేయాలని తీర్మానాలు చేశారు.

ప్రధాని ఇందిరతో శ్రీ వెంగళరావు భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 — ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలం వెంగళరావు నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు జరిపారు

ఆ తర్వాత ఆయన ఉప రాష్ట్రపతి శ్రీ వి.వి. జగిరి కలుసుకొన్నారు

ఇండోర్‌లో కర్ఫ్యూ

ఇండోర్, ఏప్రిల్ 6— కొంతమంది యువకులకు, యువకులకు మధ్యజరిగిన సంఘర్షణ రెండు వర్గాలమధ్య సంఘర్షణకు దారితీయడంతో నగరం ఎర్రమఠంలో నేటిరాత్రి 7—30 గంటలనుంచి కర్ఫ్యూ విధించారు.

లోకసభలో వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

తనపై శ్రీ మిశ్రా చేసిన కొన్ని వ్యాఖ్యలకు శ్రీమతి మాయావతి వివరణ తెలియజేశారు

జరిగిన సంఘటనపై ప్రతిపక్ష సభ్యులు చర్చ కొడుతున్నందువల్ల తాముకూడా పాల్గొనడానికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ సాల్వే కోరారు.

కలకత్తా సంఘటనపై వాయిదా తీర్మానాన్ని స్పీకర్ విరాకరించగానే ప్రతిపక్ష సభ్యులు విరసన తెలియజేశారు. జరిగిన సంఘటనలను విరిసించేతీర్మానాన్ని అంగీకరించాలని పట్టుబట్టారు.

ఈ దౌర్జన్యానికి గురైనది శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మాత్రమే కాదని శ్రీ సమర్ గుహకూడా వున్నారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు

దీనికి సంబంధించి గాయాల గురించి శ్రీ సమర్ గుహ వ్రాసివుంటే ప్రకటన చేయవలసిందిగా హోంమంత్రిని ఆదేశించి వాడినని స్పీకర్ పేర్కొన్నారు.

మిగిలిన వాయిదా తీర్మానాలన్నిటిని తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించగానే సైన్యాన్ని తిరుగుబాటు చేయవలసిందిగ శ్రీ జయప్రకాశ్ పిలుపునిచ్చినట్టు చెప్పబడుతున్న వార్తపై తన తీర్మానాన్ని ఎందుకు తిరస్కరించారని శ్రీ ఇంద్రజిత్ గుప్త స్పీకరును ప్రశ్నించారు

శ్రీ జయప్రకాశ్ చేసినట్టు చెప్పబడుతున్న ప్రకటనను సమర్థించే ఆధారాలు లేవని స్పీకర్ అన్నారు.

ప్రభుత్వపు పంపిణీ వ్యవస్థలో సహకార సంఘాల పాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— కేంద్రప్రభుత్వం పౌర సరఫరాశాఖ ప్రతిపాదించిన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థలో సహకార సంఘాలకు రిటైలర్ ఎజన్సీగా ప్రముఖ పాత్ర వుంటుంది. ప్రజలు ఎక్కువగా ఉపయోగించే వస్తువులను పంపిణీ చేయడానికి సంబంధించి ఇప్పటికే ఒక పథకాన్ని రూపొందించారు.

ఈ పథకం ప్రకారం ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు, పిల్లల ఆహారం, అగ్గిపెట్టెలు, కేజీర్ బ్లేడులు, వనస్పతి బ్యాటరీలు ఉప్పు లలో 20 శాతం కేటాయిస్తారు

అదేవిధంగా, ప్రజలు అధికంగా ఉపయోగించే వస్తువుల ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సహాయపడే ఎతిపాదనలను కూడా కేంద్ర పౌర సరఫరాల శాఖ రూపొందిస్తున్నది.

కొలతలు, తూకాలలో సరియైన కచ్చితత్వానికి ప్రమాణాలు ఏర్పాటుచేసేందుకు 1956 కొలతలు, తూకాల ప్రమాణాల చట్టంస్థానే సమగ్రచట్టాన్ని త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టే ప్రతిపాదనలున్నాయి.

బంగ్లాలో వంద టాకా కరెన్సీనోట్ల రద్దు

ఢాకా ఏప్రిల్ 6— వంద టాకా కరెన్సీ నోట్లను బంగ్లాదేశ్ ప్రభుత్వం నేటి రాత్రి ప్రొద్దుపోయిన తరువాత రద్దుచేసింది, ఇది వెంటనే అమలులోకి వస్తుంది

సోమవారంనుంచి మూడు రోజులపాటు బంగ్లాదేశ్ అంతటా ఆర్థిక లావాదేవీలు పూర్తిగా నిలిపివేసినట్లు ఆ ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొన్నారు.

11వ తేదీన బీహార్ కొత్త మంత్రివర్గం

పాట్నా, ఏప్రిల్ 6— డాక్టర్ జగన్నాథమిశ్రా నాయకత్వాన బీహార్‌లో కొత్త మంత్రివర్గం 11 వ తేదీన ఏర్పాటు కావచ్చునని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

56 శాతానికిపైగా అత్యవసర సిబ్బందికి వసతి సౌకర్యం

రైల్వేస్‌చే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— ఇండియన్ రైల్వేస్‌లోని అత్యవసర సిబ్బందిలో 56 శాతానికి పైగా వసతి సౌకర్యం కల్పించడం జరిగింది.

6.98 లక్షల మంది అత్యవసర సిబ్బందిలో 3.91 లక్షల మందికి రైల్వే క్వార్టర్లు ఏర్పాటుచేయడం జరిగింది

పగలుగాని రాత్రిళ్ళుగాని ఎవరియందో నైనా డ్యూటీకి పిలిచే అత్యవసర సిబ్బందికి వారు పనిచేసే ప్రాంతానికి సమీపంలో వసతి సౌకర్యం కల్పించడం రైల్వే పాలకుల విధానం

మధ్య స్టేషన్లలోను, వసతి గృహాలు దొరకని ఇతర ప్రాంతాలలోను మిగిలిన సిబ్బందికి రైల్వేస్ వసతి సౌకర్యం కల్పిస్తాయి

7.31 లక్షల మంది అత్యవసరేతర సిబ్బందిలోను 1.49 లక్షల మందికి వసతి సౌకర్యం కల్పించడం జరిగింది

కృష్ణాజిల్లా కాంగ్రెసు శిబిరం

గుడివాడలో ఏర్పాటుకు కార్యవర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఏప్రిల్ 6— స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో నేటి మధ్యాహ్నం రెండు గంటలకు కృష్ణా జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ రేపాల బుచ్చిరామ శ్రేష్ఠి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది

కృష్ణాజిల్లా కాంగ్రెసు శిక్షణ శిబిరం గుడివాడలో జరుపుటకు పి.సి.సి. నిర్ణయించిన తేదీ ప్రకారం మూడు రోజులపాటు జరుపుటకు సమావేశంలో తీర్మానించారు.

ఈ శిబిరానికి ఆహ్వానసంఘ అధ్యక్షుడుగా పరిషత్ వైస్ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా గుడివాడ కౌన్సిలర్ శ్రీ కటారి సత్యనారాయణ, జిల్లాలోని కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు లెజిస్లేటర్లు సభ్యులుగా వియమించారు. అవసరమైన వారిని కో అప్షన్ చేసుకొనుటకు ఆహ్వానసంఘ అధ్యక్షులకు అధికారం ఇచ్చారు

విజయవాడ సిటీకాంగ్రెసు సభ్యులు కూడా జిల్లాలో జరిపే శిబిరంలో పాల్గొని పలసీలదిగా కోరారు

శిబిరం ఆఖరిరోజున అఖిల భారత కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ డి కె. బరువాను ఆహ్వానించాలని తీర్మానించారు.

సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ తనుమోలు వెంకట్రావు, లెజిస్లేటర్లు శ్రీ కాజ రామనాథం శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, గుడివాడ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొగంటి రాజబాబయ్య శ్రీ ఎం వి ఎల్. బ్రహ్మానందం కూడా పాల్గొన్నారు. 43 మంది కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. శిబిరం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్టు శ్రీ రేపాల తరువాత విలేకరులకు తెలియజేశారు

"పరిస్థితి చేయిజారకముందే సమస్యను పరిష్కరించాలి"

ప్రధానికి శ్రీ కృపలానీ, శ్రీ అద్వానీల విజ్ఞప్తి

అహ్మదాబాదు, ఏప్రిల్ 6— శ్రీ మురార్జీ దేశాయ్ రేపటి నుంచి ప్రారంభించే ఆమరణ నిరశనదీక్షవల్ల కలిగే పరిణామాలను గురించి హెచ్చరించి, పరిస్థితులు చేయి జారకముందే అయినా తోడ్పాటునివ్వాలని ప్రధానికి రాయవలసిందిగా ఆచార్య కృపలానీ, జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ నేడు ప్రధాని శ్రీమతి గాంధిని కోరారు.

అత్యయిక స్థితి వ్యతిరేక దినం సందర్భంగా గుజరాత్ లోకసంఘర్ష సమితి ఏర్పాటు చేసిన విన్న పదములలో ప్రసంగిస్తూ వారు ఈ విషయం చెప్పారు.

ప్రజా ప్రదర్శన

నేటి సాయంత్రం కొత్తపేటనుంచి గవర్నరుపేట, బెంటులోడ్డు మీదుగా కృష్ణలంకకు ప్రజా ప్రదర్శనను స్థానిక ప్రజాస్వామ్య పరిరక్షణలో సమితి ఆధ్వర్యాన కార్యదర్శి శ్రీ టి. కె. దివన్‌చంద్రపాల్ సర్వసమితిలో నిర్వహించబడింది.

వేలాది శ్రీ పురుషులు ప్రదర్శనలో పాల్గొన్నారు అత్యవసర పరిస్థితులను రద్దు చేయాలని, అసీలను విడుదల

11 నుంచి హైదరాబాదులో తెలుగు చలన చిత్రోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నిజాంలో 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు పౌరాణిక చారిత్రాత్మక జానపద సాంఘిక చలనచిత్రాలు మొత్తం 48 ప్రదర్శించుటకు ఏర్పాట్లు జరిగాయి.

తెలుగు చలన చిత్రోత్సవ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఈ రోజు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విధంగా వారికి ముఖ్యంగా ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న తెలుగు వారికి మన తెలుగుచిత్రాలు తిలకించే అవకాశం కలిగించుటకు ఈ ఉత్సవాన్ని ఏర్పాటుచేసినట్లు తెలియచేశారు.

నగరంలో లిబర్టీ, స్కైలైన్ థియేటర్లలో ప్రదర్శించే ఈ చిత్రాలు తిలకించుటకు దేశవిదేశాల్లోని ప్రతినిధులకు ఉచిత ప్రవేశం వుంటుంది.

ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 9-30 గంటలకు ప్రముఖ నిర్మాత, దర్శకుడు శ్రీ బి. ఎన్. రెడ్డి ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతవహిస్తారు.

ఈ నెల 13వ తేదీన తెలుగు మహాసభల అధ్యయన కమిటీ తరఫున కోటిరత్నాలు పన్నాలించడానికి నిశ్చయించారు.

పన్నాలికులలో సర్వశ్రీ బి. నాగిరెడ్డి, బి. ఎన్. రెడ్డి, పి. పుల్లయ్య, ఎన్. ఎ. ప్రసాద్, అక్కినేని నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, రేలంగి, ఆమంచర్ల, కాంతమాల, భానుమతి, అంజలి, సావిత్రి, పి. సుశీల, కొంతకుమారి, కృష్ణవేణి, మాలతి, పుష్పవల్లి, ఋష్యేంద్రమణి, లక్ష్మీరాజ్యం, బాలసరస్వతి, సి. హెచ్. నారాయణరావు, కోన ప్రభాకరరావు, ముదిగొండ లింగమూర్తి, కడాలి నాగభూషణం, కమలాకర కామేశ్వరరావు, పంగల పున్నారు.

అదే రోజు చలన చిత్ర కళాకారులచే 'ఆగండి ఆగండి', 'అత్తగారు పనివాళ్ళు' అను రెండు నాటికలు, కుమారి మంజుల నృత్య ప్రదర్శనం, ఎస్. రాజేశ్వరరావు ఎం. ఎస్. రామారావుల లలిత సంగీతం వుంటాయి.

13 వ తేదీన మహారాష్ట్ర గవర్నర్ శ్రీ అలీయావర్ జంగ్ ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ అధ్యక్షత వహిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

ప్రదర్శిస్తున్న చిత్రాలలో అతిప్రాచీన మైన భక్తపోతన, సుమంగళి, మల్లీశ్వరి వందేమాతరం షావుకారు, పాతాళ భైరవి వంటి చిత్రాలు వున్నాయి.

తెలుగు సభలకు చురుకుగా ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో వివిధ కార్యక్రమాలు తిలకించదలచిన వారు ముందుగా ప్రవేశపత్రాలు పొందవలసి వుంటుంది.

గ్యాలరీలో కూర్చోవటానికి ప్రవేశపత్రాల అవసరం వుండదు. మైదానంలో కుర్చీలు ఏర్పాటు వుండవని అందరు కిందనే కూర్చొనవలసి వుంటుందని నేడియం ఏర్పాట్ల ఉపసంఘం అధ్యక్షులు మంత్రి శ్రీ కె. వి. కేశవులు వెల్లడిచేశారు.

చురుకుగా నిర్మాణం జరుగుతున్న వేదిక చుట్టూ మైదానాన్ని 8 భాగాలుగా విభజించి కూర్చునే ఏర్పాట్లుచేశారు.

మంత్రులు ఇతర రాష్ట్రాల ముఖ్య అతిథులతోపాటు మొదట విభాగంలో ప్రముఖులు. తరువాత వరుసగా పార్లమెంటు, శాసనసభ్యులు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు దాతలు, ఆహ్వాన సంఘం సభ్యులు, ప్రతినిధులు, పరిశీలకులు ఈ వరుసలలో సీటింగ్ ఏర్పాటుంటుంది.

మహిళలకు ప్రత్యేకఏర్పాట్లు వుంటాయి. తెలుగువారు ఉట్టిపడేట్టు కింద కూర్చోవాలనే నియమం దృష్టిలోవుంచుకొని ప్రేక్షకులు దోవతులు ధరించి రావాలని శ్రీ కేశవులు విజ్ఞప్తిచేశారు.

ఇదిలావుండగా అలంకరణ విదితరకార్యక్రమాలుకూడా చురుకుగా జరుగుతున్నాయి. స్టేడియంచుట్టూ గ్యాలరీలకున్న 41 స్తంభాలకు 47 మంది ప్రముఖుల తైలవర్ణ చిత్రాలు వ్రేలాడదీస్తున్నారు.

ఈ తైలవర్ణ చిత్రాలలో ఉంగుటూరి ప్రకాశంపంచి ముఖ్యమంత్రి వెంగళరావు వరకు అనేకమంది వివిధ రంగాలలో ప్రముఖులైనవారు వున్నారు.

చక్కనుకొని తైలవర్ణ చిత్రాలు రూపొందిస్తున్న ఒక ప్రదేశాన్ని ఈ విలకరి సందర్శించగా కళాకారులు శ్రీ కె. జోసెఫ్ ఎస్. గణపతిరావు, ఎస్. దాదూరావు ఈ పెయింటింగ్స్ కార్యక్రమాలలో నిమగ్నమైవుండగా సుమారు 30 మంది పనివారు కర్రను కోయడం, చిత్రిక పట్టడం మొదలైన పనులుచేస్తూవుంటే అంతా రణగొణధ్వనిగావుంది.

డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య, కట్టమంచి రామలింగారెడ్డి మొదలైన 13 మంది చిత్రాలను వారు పూర్తిచేశారు. శ్రీ వెంగళరావు చిత్రానికి తుది మెరుగులు దిద్దుతున్నారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి యువకుడుగా వున్న చిత్రాన్ని తైల చిత్రంగా వేశారు.

తమకు అది బాగా దొరికిందని, అందువల్ల దాని నే ఉపయోగించామని వారు చెప్పారు. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి బొమ్మకు చాలా ప్రయత్నంచేశామని, ఇంకా అది దొరకలేదని వారు చెప్పారు.

సారథి స్టూడియోస్‌లో మరొక రెండు మూడు స్థలాలలో కూడా వేర్వేరు కళాకారులు మరికొన్ని చిత్రాలు వేస్తున్నారు.

వచ్చే తేదీకి ఈ చిత్రాలు అన్ని పూర్తి కావాలని అందనావేస్తున్నారు.

చిత్రాలు కాక స్టేడియంలో ఈ బయట తెలుగు మహాసభల అధికార చిహ్నం వున్న పందిరగుండ్ల జెండాలు 600 ఆసక్తిగల జరిగిందని శ్రీ కేశవులు చెప్పారు. జాతీయ పతాకంతోపాటు స్టేడియంలో 17 దేశాల జాతీయ పతాకాలు ఎగురుతున్నాయని శ్రీ కేశవులు తెలియజేశారు.

34 అంశాలపై చర్చ

13 వ తేదీనుంచి 18 వ తేదీ వరకు జరిగే గోష్ఠి కార్యక్రమంలో మొత్తం 34 అంశాలపై చర్చ జరుగుతుంది.

రోజు తెలుగుభాషా పరిణామం అనే అంశంపై చర్చగోష్ఠి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభిస్తారు. రాయప్రోలు సుబ్బారావు, శ్రీ కందివల్లి లక్ష్మీరంజనం అధ్యక్షవర్గంగా వ్యవహరిస్తారు.

ప్రతిగోష్ఠికి అధ్యక్షవర్గం ఇద్దరు సభ్యులు వక్తలు, సమీక్షకులు, సమావేశకర్తలు వేర్వేరుగా వున్నారు.

చర్చాగోష్ఠి కార్యక్రమాల ఉపసంఘం అధ్యక్షులు శ్రీ వానిలా గోపాలకృష్ణయ్య పిలిచినదల సమావేశంలో వివరాలు వెల్లడిచేశారు.

తుదిరోజు సాయంత్రం సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించగలరని అయన ప్రకటించారు.

ఈ గోష్ఠి కార్యక్రమంలో దక్షిణాఫ్రికా తెలుగు మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. బి. సన్యాసి, మలేసియాకు చెందిన శ్రీ దాడి శ్రీరాములు, మారిషస్‌కు చెందిన శ్రీ వరసింహారామయ్య, బెల్జియంకు చెందిన శ్రీ జె. ఏ. ఎల్. గుయు కూడా పాల్గొంటున్నారు.

శ్రీ గుయు ఇటీవల వరకు రాష్ట్ర ప్రభుత్వంలో రెవిన్యూశాఖ్యక్షుడుగాను, వివిధ ప్రభుత్వశాఖల కార్యదర్శిగాను పని చేశారు.

గోష్ఠి కార్యక్రమాలలో వక్తలుగా అధ్యక్షులుగా వ్యవహరించేవారిలో బి. హెచ్. కృష్ణమూర్తి, గడియారం వెంకటరత్నం, కొత్తపల్లి విరభద్రరావు, నాయని కృష్ణమూర్తి, వి. వి. రాఘవాచారి, సి. నారాయణరెడ్డి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, వేలూరి సహజానందం, శ్రీపతి లక్ష్మీ రిఘురామ్, ఉత్పల సత్యనారాయణ పున్నారు.

తెలుగు సభల వ్యాసరచన పోటీలు

విజేతలకు హైదరాబాద్‌లో వసతి సౌకర్యాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 6— జిల్లాస్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో నెగ్గిన విద్యార్థులకు పెద్దపల్లి స్కూలు, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు వసతి సౌకర్యాలు ఇక్కడి పబ్లిక్ బాయిస్ హైస్కూలు, నాన్లేగిరల్స్ హైస్కూలులో ఏర్పాటుచేయడం జరుగుతుందని ప్రపంచ తెలుగు మహాసభల కార్యాలయం విన్న ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నది.

జిల్లా విద్యాశాఖాధికారులనుంచి వ్యాసరచన వక్తృత్వం పోటీలు సమాప్తమైనట్టు తెలియవచ్చాయి. పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు వచ్చిన ఆయా విద్యార్థులు బర్త్ సర్టిఫికెట్స్‌తో 11 వ తేదీనకాని, 12 వ తేదీనకాని వచ్చి ఐస్ రిజర్వేషన్స్ మున్నగునవి చేసుకొనాలని కార్యాలయం ప్రకటించింది.

చంద్రగిరితాలూకాలో దుర్భిక్ష పరిస్థితులు

బకాయిల వసూళ్ళ ఆపాలని మంత్రికి లెజిస్లేటర్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 7— తిరుపతి లోను, చంద్రగిరి తాలూకాలోను తీవ్రంగా నీటికి కరవు ఏర్పడిన కారణంగా అక్కడి ప్రజలవద్ద బకాయి తంగా రెవిన్యూ బాకీలను, సెస్సు బాకీలను వసూలుచేయకుండా ఆదేశాలు ఇవ్వాలని రెవిన్యూ మంత్రి శ్రీనర్సారెడ్డికి శాసనసభ్యుడు శ్రీ విజయభాస్కరమణి మొన్న వినతిపత్రం సమర్పించారు.

విద్యుత్ బోర్డులోకి డెప్యుటేషన్‌పై వచ్చిన ఉద్యోగుల సమస్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 7— విద్యుత్ బోర్డు శాఖనుంచి విద్యుచ్ఛక్తి మండలికి డెప్యుటేషన్‌పై వచ్చినవారికి హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి నిర్వాణపుభత్యం ప్రయోజనభత్యం, ఇంటిఅద్దె అలవెన్స్ వాజ్యెట్టులపై ఎలిమినేటర్ ఎల్లప్పుడు ఇంజనీర్లకు ఇస్తున్న విధంగా చెల్లించేందుకు తీర్పు చేసుకొనాలని ముఖ్యమంత్రిని కోరుతూ సివిల్ ఇంజనీర్ల సంఘం వినతిపత్రం సమర్పించింది.

1970 జూన్ 20నుంచి చెల్లించాలనివారు కోరుతున్నారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సుధాకర్ నాయక్ నాయకత్వంలో కలుసుకొన్న ప్రతినిధి వర్గం చెప్పిన అంశాలను ముఖ్యమంత్రి పరిశీలించగలమని హామీఇచ్చారు.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 9

విజయవాడ

ఉ॥ 7-15 లయ విన్యాసం, 7-30 వార్తా వ్యాఖ్య, 7-45 హిందీపాఠం, 8-20 హైదరాబాదు వలె మ॥ 11-45 చిత్రతరంగిణి, 12-05 ఎన్. అన్నామలై నాయకర్: 1-20 చిత్రతరంగిణి, 1-30 మహిళా సమాజం 2-00 కల్పలత: (రోజులు కొరిన పాటలు, సా॥ 5-20 ఎన్ అన్నామలై నాయకర్, 6-30 యువవాణి, 7-00 మార్కెట్ ధరలు, వాతావరణం, 7-15 పిల్లలపాటలు, పదివాటలు: సమాధాన సభ 7-45 వార్తా వాహిని, 8-00 రసమాధురి 8-05 చిత్రతరంగిణి 8-15 మధువన్: హిందీలో కార్యక్రమం, 9-15 తర్వ, 9-30 హైదరాబాదు వలె

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7-15 ఈ పాట నేర్చుకుందాం, 7-30 చిత్రసీమ, 7-45 లలిత సంగీతం: కె. ప్రియంవద: 8-20 నోరి నాగభూషణం, (ఎడిటిన్) మ॥ 12-05 సంగీత సుధ: ఎమ్. ఎల్. వసంతకుమారి 1-10 చిత్రసీమ 1-30 మహిళా సమాజం సా॥ 5-30 పిల్లలపాట వలె, 6-30 గ్రామసీమలు, 6-55 మాటా-మాటీ, 7-15 ఇల్లూ, వాకిలి, 7-45 వార్తా వాహిని, 8-00 నోరి నాగభూషణం (ఎడిటిన్), 8-10 మీకుకోరిన పాటలు, 9-15 'దా-దా నెహ్రూ' సంగీత రూపకం నుంచి గేయాలు, 9-30 డాక్టర్ ఎం. దాదాబాబురావు: గ్రంథం.

హైదరాబాద్ — బి

ఉ॥ 7-15 లలిత సంగీతం. కె. విద్యావతి, 7-20 తడుణతరంగిణి. స్వీయ కవితలు వి. మోహనరెడ్డి. మ॥ 2-00 పేక్ దాపూద్: తల్లి. 2-30 శాస్త్రీయ సంగీత. 8-15 హిందాయిబాదేర్, 9-30 నాటిక, సా॥ 5-30 కర్ణాటక సంగీతం. పి. ఇంద్ర 10-00 పాశ్చాత్య సంగీతం.

శేఖర్ (వీణ). 7-50 పస్నీటి జల్లు పి. విజయలక్ష్మి శర్మ. 9-00 పేక్ దాపూద్: తల్లి.

మద్రాస్ — ఎ

ఉ॥ 6-35 ఇతై అమృతం, మదురై చేతురామన్, పొన్నుస్వామి నాదస్వరం. 7-00 తమిళగానం. 7-45 చిత్రగానం. 8-00 సంగీత సభ. మ॥ 12-02 చిత్రగాన. 1-00 పెన్నులగం, 1-30 వయోలిన్. 2-30 అన్నమాచార్య కృతులు. శ్రీరంగం గోపాలరత్నం. 3-00 వీణ. రా॥ 8-00 నాటిక (తమిళం) 9-15 ఇతై సెల్వం, 9-45 రూపకం, 10-00 విదుంబెట్టవై.

మద్రాస్ — బి

ఉ॥ 7-15 మెల్లిసై, 7-25 టి కె. వెంకట్రామన్, 7-45 పాలూరై-వెంగటరమణి అయ్యర్. నా॥ 8-00 ఇళయరాజం దాపూద్: తల్లి. 8-10 హిందాయిబాదేర్, 9-30 నాటిక, సా॥ 5-30 కర్ణాటక సంగీతం. పి. ఇంద్ర 10-00 పాశ్చాత్య సంగీతం.

జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము. పి॥ గో॥ జిల్లా, ఏలూరు.

టెండరు నోటీసు

నంబరు 19/74-75 తి. 31-3-75

ఈ క్రింద తెలుపబడిన పనికి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ నందు నమోదు కాబడిన రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయమునందు ది 22-4-1975 తేదీ సాయంకాలం 4-00 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు సాయంకాలం గం॥ 4-15 కి॥లకు టెండర్లు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచేగాని వారిచే నియమింపబడిన వారిచేగాని తెరువబడును.

టెండరు ఫారములు కొరకు ధరఖాస్తులు నమోదు కాబడిన కాంట్రాక్టర్లు వద్ద నుండి ది. 11-4-75 వ తేదీ సాయంకాలం గం॥ 4-30 కి॥ల వరకు తీసుకొనబడును.

పదరు పని తాలూకు టెండరు డాక్యుమెంట్లు ఎగిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయమునుండి ది. 18-4-75 మరియు 19-4-75 తేదీలలో ఆఫీసు పనిచేయు వేళలందు లభించును. పదరు టెండరు లేక టెండర్లు ఏ కారణములకయే తిరస్కరింపబడు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి కలదు కాంట్రాక్టర్లు విధిగా ఇన్‌కమ్‌టాక్సు పేమెంటు సర్టిఫికెట్లు టెండరుకు జతపర్చవలసినది. లేనిపక్షాన టెండరు తమకు అనుకూలముగా వున్నను తిరస్కరింపబడును. కాంట్రాక్టరుగా నమోదు కాబడిన విదేశీయ ఇంజనీర్లు టెండరు పెట్టదలచినచో విధిగా ధరావత్తు సొమ్ముకట్టి టెండరు పెటవలెను. లేనిచో తిరస్కరింపబడును.

క్రమ సంఖ్య	పని వివరము	టెండరు షెడ్యూల్ ఖరీదు (రిఫండు కలదు)	సెక్యూరిటీ డిపాజిట్	సేల్స్ టాక్సు 10 (Receipts under Sales Tax Act)	ధరావత్తు	పని పూర్తి చేయు కాలము	కాంట్రాక్టు యొక్క తరగతి
		రు.	రు. పై	రు.	రు.	నెలలు	
1.	అలంపురం — రావిపాడు రోడ్డు మీద వెంకయ్య వయ్యేర్డు కాల్వ మీద 13/1.2 మైలు దగ్గర వంతెన నిర్మించుటకు.	1/-	0.45	6.00	పండ్రెండు వేల రూపాయలు	12	I నుండి III వరకు

(సం) × × ×
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
జిల్లా పరిషత్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

(Tender File/14-75/31-3-75)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్, పాల్వంచ.

టెండరు నోటీసు నెం. 2/75

దిగువ తెలియ పర్చబడిన మెటీరియల్స్‌కు ప్రతి అయిటమ్‌కు విడి విడిగా సీలు వేసిన టెండర్లు ట్రిప్లికేటులో దిగువ సంతకముదారునికి 1-5-1975 తేదీ మ॥ గం. 2-00ం నాటికి లేదా అలోపుగాని అందునట్లు కోరబడుచున్నవి. సీలువేసిన కవరు పైభాగాన దిగువ విధంగా వ్రాయాలి.

ఎ) .....సప్లయి చేయుటకు స్పెసిఫికేషన్ నెంబరు.....

బి) ఎన్నాను మనీ డిపాజిట్ చెల్లించినది డిమాండ్ డ్రాఫ్టద్వారా కాల్ డిపాజిట్ రసీదు నెం.....

సి) టెండరు విలువలో 2½% ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెల్లించడమైనదని తెలియ పర్చుచున్నారు.

డి) చెల్లింపుకు సంబంధించి బోర్డు యొక్క నిబంధనలు అంగీకరించడమైనది.

టెండర్లు తిరిగి అదేరోజు మ॥ గం. 3-00 లకు అప్పటికి హాజరు అయిన టెండరుదారు లేదా అధికారయుత ప్రతినిధులసమక్షమున తెరువబడును. స్పెసిఫికేషన్ కొనుగోలుచేసిన టెండరు దారులు మాత్రమే టెండరు పెట్టాలి.

(1) కె.టి.పి.ఎస్. 'ఎ'వద్ద వల్వరైజింగ్ మిల్స్‌లో లివర్లు తయారు చేయుట: సప్లయి మరియు ఫిక్సింగ్	ప్రతి వెరైటికి 100
(2) 400 వాట్లు 75 కిలోవాట్ల ఇండక్షన్ మోటారుకు డస్ట్ ప్రూఫ్ కంట్రోలి క్యూబికల్ అనువదించబడిన ఫ్లోర్ మౌంటెడ్ లో పెట్టన 400/440 వాట్లుల షీట్‌స్టీల్ మెటల్	4 Nos
(3) స్పెసిఫికేషన్ ప్రకారం అల్యూమినియం అయిల్ డిస్ట్రిబ్యూటర్స్	ప్రతివెరైటిలోను 4 నెట్లు
(4) స్పెసిఫికేషన్ ప్రకారం—టర్బైన్ డ్రివెన్ బాయిలర్ ఫీడ్ పంప్ అయిల్ కూలర్స్, హారిజాంటల్ పర్పేసు టైపు	4 Nos
(5) స్పెసిఫికేషన్ ప్రకారము కెమికల్ ఇంజక్షన్ పంపులు	2 Nos
(6) స్పెసిఫికేషన్ ప్రకారం టర్బైన్ డ్రివెన్ బాయిలర్ ఫీడ్ పంప్ అయిల్ కూలర్ కొరకు కూలింగ్ వాటర్ ట్యూబులు	960 Nos
(7) స్పెసిఫికేషన్ ప్రకారం పోర్టబుల్ వైబ్రోమీటరు	1 No
(8) డీజెల్ ఇంజన్ పెర్కిన్స్ P 6 (V) 83 BHP. 2400 rpm కంప్రెసర్ టైపు డీజెల్ ఇంజన్	1 No
(9) 2.5 KV మోటారు అవరేజెడ్ మెగ్గర్	1 No
(10) KV మోటార్ అవరేజెడ్ మెగ్గర్	1 No
(11) ఇండస్ట్రియల్ వాక్యూమ్ క్లీనర్ టైపు ఐ. వి. సి. లేదా దానికి సమానమైనది	1 No
(12) K. 152 వైట్ అస్‌బెస్టాస్ క్లాత్	600 Kgs
(13) వర్క్సు ఆర్డ్యు కొరకు టంగ్రీ క్లాత్ 107 mm వెడల్పుగలది	6000 Mts
(14) వాషింగ్ కొరకు సోప్‌దార్స్	5000 Ns
(15) కండెన్సర్ ట్యూబులకు ప్లాస్టిక్ ఇన్‌సర్ట్స్	15000 Ns

ప్రతి స్పెసిఫికేషనుకు రు. 5-15లు చీఫ్ అకౌంటెంటు/ఓ&ఎం-1/టి. కె టి పి ఎస్/పాల్వంచవారిపేర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్. వాల్వంచబ్రాంచ్‌లో చెల్లించి అయ్యేలా ఏ షెడ్యూలు ద్వారానైనా, క్రాస్ చేయబడిన డిమాండ్ డ్రాఫ్ట్/కాల్ డిపాజిట్ రశీదు ద్వారా చెల్లించి స్పెసిఫికేషన్ కాపీలు దిగువ సంతకముదారుని కార్యాలయమునుండి పొందవచ్చును. ఇతర విధులు చెల్లింపుల అంగీకరించబడవు. పోస్టలీ అవస్థ్యములతోసహా ఇతర అవస్థ్యములకు వారి ఆఫీసు జవాబుదారీ కాదు. చెల్లింపు కొటేషన్లు అంగీకరించబడవు ఎట్టి పరిస్థితులలోను టెండరు. స్పెసిఫికేషన్ ఖరీదు వాపసు ఇవ్వబడదు ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము లేదా టెండర్ల మధ్య ఆర్డర్ స్ప్లిట్ చేసే అధికారము దిగువ సంతకముదారు రిజర్వు చేసుకొని వున్నారు.

చెల్లిగ్రామ్: THERMPOWER స్టేషన్ సూపరింటెండెంట్
టెలిఫోన్: 43 కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్. పాల్వంచ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము: ప్రజాపనుల శాఖ (రహదారులు-భవనములు)

చిట్ టెండరు నోటీసు

నెం. 15/74-75 తి. 31-3-75

ఈ దిగువ తెలియపర్చబడిన పనులకొరకు సీలువేసిన టెండర్లు, ఎల్. ఎస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ సూచించబడిన క్లాసులకింద, ప్రజాపనులశాఖ (రహదారులు-భవనములు)లో నమోదు అయిన కంట్రాక్టర్లనుండి, సూపరింటెండింగు ఇంజనీరు, (ప్రజాపనులశాఖ (రహదారులు-భవనములు)ఏలూరు సర్కిలు-ఏలూరు వారిచే, వారి కార్యాలయమునందు ది. 8-5-75 తేదీ (భారత కాలమాన ప్రకారము) మధ్యాహ్నం గం. 3-30 నిమిషములవరకు తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం. 3-45 కి॥లకు తెరువబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కంట్రాక్టరు, టెండరు షెడ్యూలుకొరకు పెట్టుకొనే దరఖాస్తులో, వారియొక్క నమోదు పత్రమును జతపర్చి, దాఖలుచేయవలయును.

ప్రథమ ధరావత్తు సొమ్ము Earnest money deposit లేని టెండర్లు తిరస్కరింపబడును.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండర్ షెడ్యూలు ఖరీదు	ప్రథమ ధరావత్తు సొమ్ము: చలానా లేక డి. డి. రూపంలో 1½%	ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపంలో 1%	పని పూర్తి చేయు కాలము	కంట్రాక్టుల యొక్క తరగతి
1	2	3	4	5	6	7	8
1.	మార్టేరు—వక్కిలంక రోడ్డు కి. మీ. 54.00 నుండి 58.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఏలూరు	రు. 63/-	రు. 1800/-	రు. 1200/-	12 నెలలు	I నుండి III వరకు
2.	మచిలీపట్నము — నూజివీడు కలూరు రోడ్డు కి. మీ. 54.80 నుండి 58.80 వరకు బి. టి. రెస్యుర్ఫేస్ కొటువేసి ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	కృష్ణా	63/-	3150/-	2100/-	-డిటో-	-డిటో-
3.	పత్తేపల్లి — అచ్చంపేట రోడ్డు కి. మీ. 15.00 నుండి 19.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	నరసరావుపేట	63/-	2700/-	1800/-	-డిటో-	-డిటో-
4.	ఓడరేవు-నరసరావుపేట విడుగురాళ్ళ రోడ్డు కి. మీ. 83.80 నుండి 86.21 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	-డిటో-	63/-	3300/-	2200/-	-డిటో-	-డిటో-
5.	పత్తేపల్లి — అచ్చంపేట రోడ్డు కి. మీ. 10.00 నుండి 15.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	-డిటో-	63/-	3000/-	2000/-	-డిటో-	-డిటో-
6.	పాత మద్రాసు రోడ్డు (గంటూరు వరచూరు రోడ్డు) కి. మీ. 0.00 నుండి 10.00 వరకు అభివృద్ధి చేయుట. పబ్‌వర్కు: పాత మద్రాసు రోడ్డులో మైలు 5/1 (కి. మీ. 9/2)లో పాత వంతెనను పునర్నిర్మాణము చేయుట.	గుంటూరు	63/-	4200/-	2800/-	-డిటో-	-డిటో-
7.	మార్టేరు—వక్కిలంకి రోడ్డు కి. మీ. 40.00 నుండి 44.60 వరకు అభివృద్ధి చేయుట (రెండవ విలువు).	ఏలూరు	63/-	14,000/-	9300/-	-డిటో-	I మరియు II మాత్రము
8.	విజవిపోలు—నర్సగూడెం రోడ్డు కి. మీ. 17.00 నుండి 22.60 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	63/-	3000/-	2000/-	-డిటో-	I నుండి III వరకు
9.	మార్టేరు—నాగార్జునకొండ రోడ్డు కి. మీ 2.00 నుంచి 12.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	నరసరావుపేట	63/-	4600/-	3050/-	-డిటో-	-డిటో-
10.	ఏలూరు - గుండుగొలను కొప్పూరు రోడ్డు కి. మీ 47.00 నుండి 50.00 వరకు వెడల్పుచేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట	ఏలూరు	63/-	3450/-	2300/-	-డిటో-	-డిటో-
11.	ఏలూరు - గుండుగొలను - కొప్పూరు రోడ్డు కి. మీ. 50.00 నుండి 53.00 వరకు వెడల్పుచేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట	ఏలూరు	63/-	3000/-	2000/-	-డిటో-	-డిటో-
12.	ఏలూరు - గుండుగొలను - కొప్పూరు రోడ్డు కి. మీ. 66.36 నుండి 71.00 వరకు వెడల్పుచేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట	ఏలూరు	63/-	3800/-	2500/-	-డిటో-	-డిటో-
13.	ఏలూరు - గుండుగొలను - కొప్పూరు రోడ్డు కి. మీ. 72.00 నుండి 73.80 వరకు వెడల్పుచేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట	ఏలూరు	63/-	1900/-	1250/-	-డిటో-	-డిటో-
14.	విడదవోలు - నర్సగూడెం రోడ్డు కి. మీ. 0.00 నుండి 3.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	ఏలూరు	63/-	1900/-	1250/-	-డిటో-	-డిటో-
15.	బాపట్ల - వెల్లటూరు రోడ్డు కి. మీ. 39.80 నుండి 44.40 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట (మూడవ విలువు)	గుంటూరు	63/-	4600/-	3100/-	-డిటో-	-డిటో-
16.	గుంటూరు - చీరాల రోడ్డు కి. మీ. 3/2 నుండి 5/6 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	గుంటూరు	63/-	5250/-	3500/-	-డిటో-	-డిటో-

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ (రహదారులు-భవనములు) ఏలూరు సర్కిలు-ఏలూరువారికి ది. 23-4-75 వ తేదీ సాయంత్రం 5-00 గంటల నాటికి లేదా అలోపుగా కాని చేరునట్లు పంపవలయును. పై దరఖాస్తులతోపాటుగా, పైన తెలియపర్చబడిన, టెండరు షెడ్యూలు ఖరీదు (ఎటువంటి పరిస్థితులలోనూ వాపసుఇవ్వబడదు) "882 P.W" "III Other Remittances to the Credit of Executive Engineer" వారి అకౌంటుకు చెల్లించి, అందుమీదట పొందిన చలాను జతపర్చవలయును.

టెండరు షెడ్యూలు ఖరీదుగా DEMAND DRAFTS స్వీకరింపబడవు.

టెండరు షెడ్యూళ్ళు ది. 28-4-75 నుంచి ది. 3-5-75 వ తేదీవరకు కార్యాలయము పనిచేయు దినములలో సాయంత్రం గం॥ 5-00 వరకు ఇవ్వబడును.

ముఖ్యగమనిక:- టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు. ఏలూరు సర్కిలు కార్యాలయములో తీసుకొనవలయును.

(సం) టి. శ్రీనివాస ముదలి,
సూపరింటెండింగు ఇంజనీరు. (R & B)
ఏలూరు సర్కిలు, ఏలూరు.

432/Advt/15/31-3-75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము: ప్రజాపనుల శాఖ — నీటిపారుదల విభాగము

నెం. 158 m **టెండరు నోటీసు** తేదీ: 19-3-75.

సీలువేసిన టెండర్లు I, II మరియు III వ తరగతి (గవర్నమెంటు ఆర్డరు నెం. 1077 తేదీ 10-7-67 ప్రకారం రిజిస్టర్డు చేయబడినవంటి) కంట్రాక్టరులనుండి ఈ దిగువ పేర్కొనబడిన పనులకు హాజ

దుర్భిక్ష ప్రాంతాలలో నిర్బంధంగా శిస్తు వసూళ్ళు

చిత్తూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, ఏప్రిల్ 7— జిల్లాలోని కొన్ని ప్రాంతాలను క్షామ ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ప్రభుత్వ సిబ్బంది శిస్తు, అప్పులు దౌర్జన్యంగా వసూలు చేయడం శోచనీయమని చిత్తూరు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానంలో విమర్శించింది. కార్యవర్గ అత్యవసర సమావేశం అధ్యక్షులు శ్రీ పి. ఆర్. మాధవరావు అధ్యక్షతన గతనెల 22వ తేదీన రంగనాథ భవనంలో జరిగింది.

సభలో శ్రీయుతులు డాక్టర్ సి. వి. ఎల్. నారాయణ, గంగమనాయుడు, టి. పుట్టికాలవతిరాజు పి. అమర్‌నాథ్, ఎన్. వి. వెంకటేశ్వర చౌదరి, పి. వి. విద్యుత్యుమూర్తి ప్రసంగించారు.

మానవతాదృష్టితో జిల్లాలో క్షామ ప్రాంతంగా ప్రకటించిన ప్రాంతాలలో క్షామ నివారణ పనులు ప్రారంభించాలని ఆ తీర్మానంలో కోరారు.

విద్యుచ్ఛక్తి తగినంతగా సప్లయి చేయకపోవడాన్ని గర్హిస్తూ జిల్లా పరిస్థితిని గుర్తించి విద్యుచ్ఛక్తి కోటాను పెంచవలసిందిగా మరొక తీర్మానంలో కోరారు. విద్యుచ్ఛక్తి సరఫరాకు కనీస వార్షిక నియమం రద్దు చేయాలని కూడా వారు కోరారు.

ధాన్యం దొంగిరవాణాను అరికట్టడానికి చేస్తున్న కృషిని అభినందించి, పూర్తిగా అరికట్టి ధరల పెరుగుదల అరికట్టాలని, జీవితావసర వస్తువులు అందుబాటులో వుంచాలని అధికారులను మరొక తీర్మానంలో కోరారు.

రోజుకు కనీసం ఎనిమిదిగంటలు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలన్నారు మంచినీటి బావుల ప్రత్యేకానికి ఆర్థిక సహాయం చేయాలన్నారు.

బెల్టు షరాయాలను రద్దు చేయాలని కూడా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వెనుకబడిన తరగతుల కార్యకర్తల సమావేశం

జిల్లా కాంగ్రెసు వెనుకబడిన తరగతుల విభాగం కార్యకర్తల సమావేశం శ్రీ మాధవరెడ్డి అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల విభాగం కన్వీనర్ శ్రీ తులాబండుల నాగేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా స్వాతంత్ర్య యోధుల సంఘ కార్యదర్శి శ్రీ టి. ఎస్. రంగన్ స్వాగతం చెప్పారు.

సమావేశంలో వెనుకబడిన తరగతుల వారి ఇబ్బందులను గురించి శ్రీ మాధవరెడ్డి, డాక్టర్ సి. వి. యల్. నారాయణ, డాక్టర్ సి. ఎం. కృష్ణ, శ్రీ పుటికా తులవతి రాజు, శ్రీ వెంకట్రాడి, వరదయ్య, కె. నారాయణ స్వామి, ఏ. చెన్నకేశవులు పాల్గొని ప్రసంగించారు.

శ్రీ తులాబండుల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, జాతీయ ఉద్యోగుల ఉద్యమం కంటే కూడా వెనుకబడిన తరగతులకు 25 శాతం కేటాయించాలని కోరారు. వెనుకబడిన తరగతులకు అన్యాయం జరగకుండా చూడడానికి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పరచాలని ఆయన సూచించారు. వెనుకబడిన తరగతులకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులను జిల్లాలో ఒక గ్రంథంగా ప్రచురిస్తున్నారు.

ప్రభుత్వ, ప్రయివేట్ పరిపాలనా సంస్థలలోను, యూనివర్సిటీలలోను, తదితర దేవస్థానాలలోను, వార్షికమిక సంస్థలలోను వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ప్రమోషన్లు గట్టిగా అమలుజరపాలని ఒక తీర్మానంలో కోరారు.

పంచాయతీలలో కూడా రిజర్వేషన్లు వుండాలన్నారు.

పిఠాపురం కో ఆపరేటివ్ బ్యాంకు కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, ఏప్రిల్ 7— పిఠాపురం కో ఆపరేటివ్ బ్యాంకుకు ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ దూళ్ళ ఆయన్న, ఉపాధ్యక్షులు: శ్రీ కె. మాణిక్యం, కోశాధికారి: శ్రీ సిహెచ్. రామకృష్ణ, డైరెక్టర్లుగా శ్రీయుతులు వాడేవు రామేశ్వరం, ఎ. వి. నరసింహారావు, తివారి సీతాప్రసాద్, పి. సుబ్రహ్మణ్యం, బొజ్జా మాధవరావు, చెరపాక తులసులు, డి. డి. బుచ్చిరాజు, పత్తెనపల్లి లక్ష్మీ పేశ్వరరావు ఎన్నుకయ్యారు.

స్టేట్ బ్యాంకి మేనేజరుకు వీడ్కోలు

స్థానిక స్టేట్ బ్యాంకి మేనేజరు శ్రీ వి. రామచంద్రరావు ఇక్కడినుంచి బదిలీ అయి వెళ్తున్న సందర్భంలో స్థానిక లయన్స్ క్లబ్ తరపు మనమైన వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భం జరిగిన సభకు డాక్టర్ కె. భాస్కరరావు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు డాక్టర్ పి. రంగారావు, సిహెచ్. వి. ప్రభాకరం, డాక్టర్ జి. సత్యనారాయణ, ఎం. రాజశేఖరం ప్రభృతులు శ్రీ రామచంద్రరావు కృషిని ప్రశంసించారు.

శ్రీ రామచంద్రరావు ఉచితరీతిని సమాధానం చెప్పారు. డాక్టర్ ఎస్. కోటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యావిధానం

సిరిసిల్ల సభలో మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రకటన

కరీంనగర్, ఏప్రిల్ 7— మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా మొన్న విద్యావిధానంలో మౌలికమార్పులు తీసుకొనవలసిన్నట్లు శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి చెప్పారు. ఇటీవల జరిగిన సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాలలో పాల్గొంటూ ఆయన ఈ విషయం చెప్పారు.

కళాసమితి అధ్యక్షులు శ్రీ జె. నర్సింగరావు అధ్యక్షత వహించారు.

సిరిసిల్లలో డిగ్రీ కళాశాల స్థాపనకై ప్రజలనుంచి మూడు లక్షల రూపాయలు విరాళంగా వసూలు చేయాలని ఇంతకు ముందు నేకరించిన 70 వేల రూపాయలు ప్రయోగశాలల అభివృద్ధికి వినియోగించాలని శ్రీ నరసారెడ్డి కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట చేయడానికి ఉపయోగపడేటట్లు ప్రస్తుత విద్యా దృక్పథంలో మార్పు తేవడం అవసరమన్నారు.

కొలనుపల్లి వి. నారాయణరెడ్డి పాల్గొని చెప్పారు ప్రిన్సిపాల్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు వార్షిక నివేదిక సమర్పించారు.

విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ వి. సత్యయ్య సంఘ నివేదిక సమర్పించారు.

శ్రీయుతులు జి. భూపతి (ఎం.ఎల్.ఏ.), వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ సిహెచ్. భీమారావు, సిరిసిల్ల సర్పంచ్ శ్రీ రుద్ర శంకరయ్య, ఎం. బుచ్చిరెడ్డి, డి. భూమయ్య, సిహెచ్. రాజలింగం ప్రభృతులు సభలో ప్రసంగించారు.

సివిల్ పోటీలలో గెలుపొందినవారికి శ్రీ నరసారెడ్డి బహుమతులు పంచిపెట్టారు. సిరిసిల్ల యువజన సంఘానికి శ్రీ నరసారెడ్డి పారితోషికం చేశారు.

సత్తుపల్లిలో అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సత్తుపల్లి, ఏప్రిల్ 7— ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యాన అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన మొన్న జరిగింది. కూరిరెట్లు పెంచాలనికూడా వారు కోరుతున్నారు.

ఉత్తరాంధ్రంగా తహశీలుదారు కార్యాలయానికి వెళ్ళి కార్డులపత్రాన్ని సమర్పించారు

తరువాత శ్రీ రావి వీరవెంకయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో శ్రీయుతులు మోటూరి హనుమంతరావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, చింతలపూడి జగ్గయ్య ప్రభృతులు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంవల్ల కూలిలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. కిలో బియ్యం ఒకరూపాయికి అమ్మించాలని కోరారు.

నిజామాబాద్ జిల్లా తెలుగు రచయితల సంఘం

నిజామాబాద్, ఏప్రిల్ 7— శ్రీ నంబి బాబ్రి అధ్యక్షతన జిల్లా తెలుగు రచయితల సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ తిరుగిరి నరసింహులు వార్షిక నివేదిక సమర్పించారు.

నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ నంబి బిరబ్రాడి, ఉపాధ్యక్షులు: శ్రీ మదూరి నాగిత్రి, శ్రీ కలకుంట వెంకటనరసింహారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ తిరుగిరి నరసింహులు, కార్యదర్శులు: శ్రీ జనమంచి గోపాలకృష్ణ, శ్రీ అయిల్ల రాజన్న, కోశాధికారి: శ్రీ కంచాలె లక్ష్మీనరసింహాచార్యులు, మరి ఆరుగురు కార్యవర్గ సభ్యులను, ముగ్గురితో ఉప సమితిని, అయిదుగురితో సంపాదకవర్గాన్ని ఎన్నుకున్నారు.

తూర్పుగోదావరి జిలా కథాగాన కళాపరిషత్

రాజమండ్రి, ఏప్రిల్ 7— శ్రీ కడలి వీరభద్రన్ అధ్యక్షతన ఇటీవల జరిగిన తూర్పుగోదావరి జిల్లా హరికథకుల సమావేశంలో కథాగాన కళాపరిషత్ పేరుతో సంఘం ఏర్పాటుకు నిర్ణయించి, ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు శ్రీ కిత్తుల కృష్ణరావుపంతులు, కార్యదర్శి శ్రీమతి వి సత్యవాణి భాగవతారిణి కోశాధికారి శ్రీ చింతా శివరామశాస్త్రి భాగవతారి.

శ్రీ పి. గోవిందరెడ్డి మృతి

వెంకటగిరి, ఏప్రిల్ 7— వెంకటగిరి జమీందారీ రైతోద్యమనిరతుడు శ్రీ పెట్లూరు గోవిందరెడ్డి కొంతకాలంగా అస్వస్థులుగా వుండి గతనెల 22వ తేదీన స్వర్గమైనారు. తీర్థంపాడులో మృతిచెందారు వారివయసు 92 సంవత్సరాలు వీరికి ఇద్దరు కుమారులు శ్రీ రామవరెడ్డి, శ్రీ పి. ఆర్. రెడ్డి వున్నారు

విశాఖపట్టణంలో దోమల బెడద

యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ శాఖ సూచన

విశాఖపట్టణం, ఏప్రిల్ 7— దోమల బెడదను నివారించడానికి ఇంజనీర్లు, పరిసర శాస్త్రాల నిపుణుల సహాయం పొందాలని ఆంధ్రయూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మలేరియా నిర్మూలన పథకం విఫలం కావడం రూపాయల ద్వారా నిరోధించడమే సమస్యకు పరిష్కారమని ఋజువు చేసిందని, ప్రపంచంలోగల 50 లక్షల మలేరియా జ్వరాలలో సగం ఇండియాలోనే కలవని పేర్కొన్నది.

వ్యాధికారకమైన అన్ని దోమలను నిర్మూలించడానికి సమగ్రమైన పద్ధతి పాటించగల సంస్థను నెలకొల్పాలని, విశాఖపట్టణంలో ఈ సమస్యను పరిష్కరించడానికి యూనివర్సిటి అధికారులతో కమిటీని నియమించాలని కూడా ఆ శాఖ కోరింది.

సమావేశానికి సివిల్ ఇంజనీరింగ్ శాఖ అధిపతి ప్రొఫెసర్ శివాజీరావు అధ్యక్షత వహిస్తూ ప్రజలలో పరిసరాల పారిశుద్ధ్యం పట్ల ఏవేకం కల్గించాలని సూచించారు.

పట్టణంలో 2 ఆర్. సి. టాంకులు దోమలకు ఆటపట్టు అని, వాటి తొలగించాలని డాక్టర్ శివాజీరావు సూచించగా, ము॥ సివిల్ యాంటి-మలేరియా ఆఫీసర్ శ్రీ తులవతి రావు మాట్లాడుతూ ఇళ్ళ పరిసరాలను అపరిశుభ్రంగా వుంచుకొని దోమలను పెంచుతున్నారు పొరుగువారికి ఇబ్బంది అన్నారు.

బ్యాంకి పనుల స్తంభన

విశాఖపట్టణం నేటి బ్యాంకుల సుమారు 70 మంది ఆఫీసరు నిన్న సమ్మె చేయడంతో మొత్తం 12 బ్రాంచీలలో ఎక్కడా కూడా పనులు జరగలేదు

నాగులవంచ గ్రామంలో 347 కుటుంబాలకు ఇళ్ళస్థలాల పట్టాలు

ఖమ్మంలో కలెక్టరుచే పంపిణీ

ఖమ్మం, ఏప్రిల్ 7— ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్ కె. ప్రసాద్ ఈనెల 5న ఖమ్మం సమీపాన నాగులవంచ గ్రామానికి చెందిన 347 షెడ్యూల్ కులాలు, గుర్తించబడిన గిరిజనులు, అంతరబలహీనవర్గాలకు చెందిన కుటుంబాలవారికి ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ చేశారు.

వీరికి ఇళ్ళస్థలాలు ఇవ్వడానికై ప్రభుత్వం నాగులవంచ గ్రామంలో 28 ఎకరాలపైగా స్థలాన్ని కేటాయించింది

ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. భుజంగరావు రెడ్డి అధ్యక్షత వహించారు. సభలో కలెక్టర్ శ్రీ ప్రసాద్ ఇంకా మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో వివిధ జనులకు ఇళ్ళస్థలాలు ఇవ్వడానికై ప్రభుత్వం 1974-75 సంవత్సరంలో 8 లక్షల రూపాయల ఖర్చుతో 250 ఎకరాలు భూమిని సేకరించిందని దాదాపు సుమారు 400 దళితవర్గాల కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ప్రారంభించిన సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ సంస్థ ద్వారా దుర్బలవర్గాలవారికి భూములనాగు విషయంలో ప్రయోజనం చేకూర్చగలదని ఆయన చెప్పారు.

ఖమ్మంలో ఉచిత నేత్రచికిత్సా శిబిరం ముగింపు

ఖమ్మంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన రెండు రోజులు కొనసాగిన ఉచిత నేత్ర వైద్య చికిత్సా శిబిరం మొన్నటితో పూర్తి అయింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు శిబిరం నిర్వహకులకు, దాతలకు పని చేసిన వైద్య బృందానికి పీడితులు సందేశం ఇచ్చారు. వైద్య బృందం నాయకుడు డాక్టర్ పి. శివారెడ్డి ఆయన బృందం సభ్యుల నేత్రదాన్యులకు బాధపడుతున్న పేదలకు చేస్తున్న సేవలను ప్రస్తావించి ఆయన సేవానిరతిని ప్రస్తుతించారు.

ఖమ్మం జనరల్ ఆసుపత్రిలో ఎయిర్ కండిషన్ థియేటర్ వెంటనే ఏర్పాటు అయ్యేటట్టు చూస్తానని ఆయన వాగ్దానం చేశారు.

అందుకు అయ్యే ఖర్చులో 50 శాతం మొత్తాన్ని ప్రజలు భరించవలసి వుంటుందని మంత్రి చెప్పారు. తరువాత ఆయన డాక్టర్ శివారెడ్డికి, ఆయన బృందం సభ్యులకు మొమెంటోలను పంచిపెట్టారు.

ఖమ్మంలో రెండు రోజులు కొనసాగిన ఈ శిబిరంలో 15 వేల మందికి బిపి పేషెంట్లుగా చికిత్స చేయడం జరిగింది. 763 మందికి అపరేషన్లు జరిగాయి. సభకు ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్ కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. శిబిరం నిర్వహణకు పరాలు రూపంలో 75 వేల రూపాయల మొత్తాన్ని సేకరించారు

తొలుత లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. క్లబ్ కార్యదర్శి శ్రీ వి. రామచంద్రరావు నివేదిక చదివారు. సభలో సర్వశ్రీ ఎ. ఎల్. కర్వాండే మాధవరెడ్డి, ఆర్. భువనసుందరరెడ్డి, డాక్టరు సురేంద్ర మోహన్, పి. శివారెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ మాధవరెడ్డి వందన సమర్పణ చేశారు.

విపణివీథి

బంగారం, వెండి ధరలు

మద్రాసు, ఏప్రిల్ 7—

వెండి కిలో	1030.00
పదిగ్రాములు	10 40



ఒంగోలులో పాలశీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తున్న ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డినికూడా ఫొటోలో చూడవచ్చు

ఒంగోలు పశుజాతి అభివృద్ధి కేంద్రం ఏర్పాటు

పాలశీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవ సభలో మంత్రి శ్రీ వెంకట్రామరెడ్డి వెల్లడి

(ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఏప్రిల్ 7— ప్రకాశం జిల్లాలో ఒంగోలు పశుజాతి అభివృద్ధికి కొత్తగా ఒక కేంద్రాన్ని ప్రారంభిస్తామని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి తన్న ఇక్కడ కర్నూలు రోడ్డుపక్క జరిగిన పాలశీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం సభకు అధ్యక్షతవహిస్తూ తెలియచేశారు.

ఒంగోలు-కర్నూలు రోడ్డులోని ఎడు ఎకరాల స్థలంలో అరు లక్షల 15 వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేసిన పాలశీతలీకరణ కేంద్రానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సభలో మంత్రి శ్రీ వెంకట్రామారెడ్డి ఇంకా మాటాడుతూ ఈ కేంద్రానికి అవసరమయ్యే నీటివసతిని వెయ్యి ఎకరాల భూమిని సేకరించడానికి అధికారులు చేసే కృషికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఈ జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలలో పాడి పరిశ్రమ అభివృద్ధికి మార్కాపురం, కనిగిరి ప్రాంతంలో చిల్లింగ్ సెంటర్లు ప్రారంభిస్తామని మంత్రి శ్రీ వెంకట్రామారెడ్డి చెప్పారు.

పొగాకు పరిశ్రమ వచ్చిన తరువాత ఒంగోలు పశుజాతి అభివృద్ధి పనులలో రైతులు శ్రద్ధ చూపుతున్నారని ఆయన అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఒంగోలు పశుజాతి అభివృద్ధికి కృషి చేయాలని, అందుకు ప్రభుత్వం కూడా పూర్తి సహకారాన్ని అందచేస్తుందని అన్నారు

ఇక్కడి ఏర్పాటైన ఈ పాలశీతలీకరణ కేంద్రంవారు కేవలం సెంటర్లను ఆధారం చేసుకొని పాల సేకరణకు గ్రామాలను పరిశీలించారని, అలాకాక దూర ప్రాంతాన్ని గుర్తించక సెంటర్ల నభివృద్ధి చేసి కేంద్రానికి 30 మైళ్ళ దూరంలోని డిపోలు స్థీకరించేటట్టు చేస్తామన్నారు.

ప్రతి రోజూ 600 లీటర్ల పాలసేకరణ జరుగుతుందని, ఈ సెంటరు ఇంకా అభివృద్ధి చెందగలదని అభివృద్ధిపిట్టి దానిని దెయిరీ సెంటరుగా అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు.

సభలో ఆర్థికమంత్రి శ్రీ పడతలరంగారెడ్డి మాటాడుతూ కార్పొరేషను వ్యాపార సంస్థ మాదిరిగాకాక పేదవారి జీవన పరిస్థితులను మెరుగుపరచి దారిద్ర్య నిర్మూలనకు దోహదంచేసే పాడిపరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు.

మన పాడిపరిశ్రమ చాలా పెద్దది అని, దానివల్ల గ్రామీణ ప్రాంతాలలోని పేదమధ్యతరగతి వర్గాలవారి ఆదాయం పెరగడమేకాక, ఫారిన్‌లో పోయిన ధనం కూడా తొలగిపోతుందని మంత్రి శ్రీ రంగారెడ్డి అన్నారు. గేదెలను ప్రజలకు పప్పులు పేపేటపుడు కార్పొరేషన్ అనుసరించవలసిన పద్ధతుల గురించి కొన్ని సూచనలు చేశారు.

సభకు ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. నారాయణన్ అధ్యక్షత వహిస్తూ ఈ పాలశీతలీకరణ కేంద్రం అభివృద్ధికి కొన్ని కార్యక్రమాలను చేపట్టవలసిన వున్నదని అందుకు త్వరలో నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

తరువాత జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. భాస్కరరెడ్డి ప్రసంగిస్తూ ప్రకాశం జిల్లా పరిస్థితి గురించి ప్రస్తావించి దాన్ని మెరుగుపర్చడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకునేటట్టు చూడాలని మంత్రులను కోరారు.

తొలుత డైరీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరు శ్రీ టి. వి. రెడ్డి సభికులకు స్వాగతం చెప్పి కార్పొరేషన్ లక్ష్యాలు, ఆశయాల గురించి వివరించారు. శ్రీ కె. వి. ఎస్. నారాయణ వందన సమర్పణ చేశారు

బరంపురం సబ్ ట్రెజరీలో సొమ్ము గలంతు

బరంపురం, ఏప్రిల్ 7— అంతక సంవత్సరం ముగిసిన సమయంలో, ఖజానాలలో అదనపు సొమ్ము జమ చేయడం జరిగింది. 61000/— లు స్థానిక సబ్ ట్రెజరీనుండి మోసగించినట్లు, ముఖ్యంగా బరంపురం సబ్ ట్రెజరీలోనే ఇది సంభవించినట్లు కూడా తెలుస్తోంది.

దీనికి బాధ్యులైన వారితో చర్చలు జరిపి అవుకీ పెట్టగింపవలసింగా, జిల్లా కలెక్టరు ఆర్డరు చేశారు. ఇటువంటి మోసం జరగడం ఇది రెండవదిగా చెప్పుకుంటున్నారు

పెనుమంట్ర సమితి ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

మారుపేరులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, ఏప్రిల్ 7— పశ్చిమగోదావరి జిల్లాలో పెనుమంట్ర సమితి ఉత్తమ సమితిగా ఎన్నికైన సందర్భంలో సమితి ఉపాధ్యక్షులు శ్రీ నల్లమిల్లి శ్రీరామరెడ్డికి ఇటీవల మారుపేరులో ఘన సన్మానం చేశారు. వెంకటరత్నమ్మ ప్రదర్శనల తరపున ఈ సన్మానం చేశారు

సన్మానసభకు సమితి అధ్యక్షుడు శ్రీ మంతెన భావరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ రామరెడ్డి సహకారంవల్లనే పెనుమంద్ర సమితి ఉత్తమ సమితిగా ఎన్నికైందని ఆయన చెప్పారు

రచయిత 'మధుర శ్రీ', వెంకటరత్నమ్మ పబ్లిక్ కేన్స్ వ్యవస్థాపకులు శ్రీ మన్నెబుల్లి తిరుపతిరాయుడు, శ్రీ ఆర్ విశ్వనాథం, వెలివెల విప్రాజు ఎస్ వి నాయుడు శ్రీ రామరెడ్డి గుణగణాలను వివరిస్తూ ప్రసంగించారు సుమారు 0 సంస్థల తరపున శ్రీ రామరెడ్డికి సన్మానపత్రాలు సమర్పించారు

పోడూరు సమితిలో పూర్తిగా పన్నులు వసూలు

పోడూరు సమితిలోని అన్ని గ్రామాలలోను గత నెల 31 వ తేదీనాటికి పూర్తిగా పన్నులు వసూలు చేసినట్టు సమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ తెలియజేశారు.

నాటిక పోటీ ఫలితాలు

వల్లూరులో శ్రీ పుష్పేశ్వరరావు నాటక కళా పరిషత్తు మూడు రోజులపాటు నిర్వహించిన నాటిక పోటీలు విజయవంతంగా ముగిశాయి.

ఈ కిందివాటికి బహుమతులు లభించాయి

ఉత్తమ ప్రదర్శనగా కర్నూపురం శ్రీ గురజాడ అర్ట్స్ వారు ప్రదర్శించిన "జ్వాలాశిఖలు" ఎన్నికైంది. ద్వితీయ బహుమతి దక్కినవారు శ్రీ సోమనాథ్ కళా మందిర్ వారు ప్రదర్శించిన "అంతర్జ్వాలలు"కు. తృతీయ బహుమతి కొంతేరు యూత్ క్లబ్ వారు ప్రదర్శించిన "సమర్పణ"కు లభించింది.

ఉత్తమ నటుడుగా శ్రీ ధనకా సత్యం, ఉత్తమ నటిగా శ్రీమతి వి. చి. లక్ష్మి హాస్య నటుడుగా శ్రీ ఉగ్గిరాల ఎన్నికయ్యారు. ఉత్తమ రంగాలంకరణకు "జ్వాలాశిఖలు" నాటిక ప్రదర్శనకు లభించింది.

సమితి అధ్యక్షుడు శ్రీ అలూరి సత్యనారాయణ బహుమతులు పంచిపెట్టారు.

బాపట్లలో ఉచిత వైద్యశాల ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, ఏప్రిల్ 7— బాపట్ల రోటరీక్లబ్ వారి ఆధ్వర్యాన ఇక్కడ రైల్వేపేటలో ఒక ఉచితవైద్య చికిత్సాలయం ఇటీవల ప్రారంభించారు. త్రిలోజా ఉదయం క్లబ్ మాజీ అధ్యక్షులు, స్థానిక శ్రీనివాసా నర్సింగుహోం అధిపతి డాక్టరు యన్. కేశవమూర్తి ఉచిత చికిత్సలు సర్వహిస్తున్నారు. ఈ ఉచిత చికిత్సా కేంద్రం ఆ ప్రాంతంలో పలుపురు బీదసాదలకు అనేకవిధాల సహాయపడుతున్నది.

మొన్న జరిగిన బాపట్ల రోటరీక్లబ్ వారి ప్రత్యేక సమావేశంలో బాపట్లలో క్రిస్టియన్ సంస్థ సాంఘికసేవను అర్థంచేసుకొని వారిస్తున్న కుష్టురోగుల ఆస్పత్రికి మైక్రోస్కోపును బహుకరించారు

సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ మల్లాది సూర్యప్రకాశం అధ్యక్షతవహించారు. కార్యదర్శి డాక్టరు డి. జె. బంగారినింగ వందన సమర్పణ గావించారు.

నాటిక పోటీలు

శ్రీ నిగరాజ నాగభూషణరావు మెమోరియల్ తృతీయ నాటిక పోటీలు బాపట్లలో మే నెల 7 నుంచి 10 వ తేదీ వరకు జరుగుతాయి సాంఘిక యితివృత్తాంతంగల నాటికలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలవారు పాల్గొనవచ్చును. ఉత్తమ ప్రదర్శనకు 500/ రూపాయలు రొలింగ్ షీల్డు ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు 400/ రూపాయలు రొటేటింగ్ షీల్డు, ఉత్తమనటుడు, నటి హాస్యనటుడు రజతం, దర్శకులకు ప్రత్యేక బహుమతులు యివ్వబడును. దరఖాస్తులు ఎప్రిల్ 15 లో శ్రీ కె. ప్రసాద్ రావు, రైల్వే అసిస్టెంట్ యింజనీరు కార్యాలయం బాపట్ల చిరునామాకు పంపించాలి అని కార్యదర్శి తెలియజేశారు.

హైస్కూలు టీచర్ల నిరాహార దీక్ష

ఒంగోలులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఏప్రిల్ 7— స్థానిక కేశవరావుపేట హరిజన హైస్కూలు ఉపాధ్యాయ సిబ్బంది తొమ్మిది మందిలో 4 వ తేదీ శ్రీయుతులు మాజీ ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, శ్రీ యస్. సుందరరావు, పేరు హాషాయ్ పి. వి. సుబ్బారావు, పై. దక్షిణామూర్తి కె. సుబ్బారావు పి. వెంకటేశ్వర్లు అను ఏడుగురు ఉపాధ్యాయులు తమ కోర్కెలు సాధించుకొనుటకు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు.

1974 ఎప్రిల్ నెల నుంచి ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం చేయలేదని శ్రీ కె. సుబ్రహ్మణ్యంను ప్రధానోపాధ్యాయ పదవినుంచి అక్రమంగా తొలగించారని. అందుకు నిరసనగా ఈ దీక్ష ప్రారంభించారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులను ఖాతరు చేయలేదని, వెంటనే ప్రధానోపాధ్యాయునిగా నియామకంచేయవలసినవి వారు కోరుతున్నారు. ఉపాధ్యాయుల సర్వీసు రిజిష్టర్లు తిరచి, ఇంక్రిమెంట్లు ఇప్పించవలసినవి, ఉపాధ్యాయులపై మోపబడిన అనవసరపు నిందారోపణలు ఉపసంహరించవలసినవి, ఇకముందు టీచర్లపై అక్రమదర్యాలు తీసుకొనమని వ్రాతపూర్వకంగా వ్రాసివ్వవలెనని, మొదలగు కోర్కెలను సాధించుటకు నిరాహారదీక్షను ప్రారంభించామని తెలియజేశారు.

పాఠశాలలోని ఉపాధ్యాయులు మొత్తముగా ఇద్దరు స్త్రీ ఉపాధ్యాయులు ఎడుగురు పురుష ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులు మొత్తం పాఠశాలకు హాజరుకాలేదని తెలిపారు

ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న శ్రీ ఎస్. ఎల్. నారాయణ వారి కాలు తెరచి, పిల్లల హాజరు పనుకొని వదలి పెట్టినట్టు తెలుస్తున్నది.

నిరాహారదీక్షకు స్థానిక వి. ఎస్. ఆర్ కళాశాల ఉపాధ్యాయ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. రంగారావు ప్రారంభోత్సవం చేశారు.

స్థానిక ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషను కార్యదర్శి శ్రీ ఎం. డి. ఖాజా మొహిద్దీన్, ఎ. పి. టి. ఎస్ అధ్యక్షులు కె. జేసుదాసు, ఎన్. జి. ఓ. ల సంఘ కార్యదర్శి టి. అయ్యారు ఎ. పి. టి. ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మీనారాయణ మొదలైనవారు అక్రమాలను సమర్థించి ఉపాధ్యాయుల కోర్కెలను వెంటనే పరిష్కరించవలెనని ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు.

స్వర కేసులో ముద్దాయిలకు బెయిలు నిరాకరణ

గత జనవరి 5 వ తేదీన స్వకాశంజిల్లాలో స్వర గ్రామంలో హైదరాబాదు నివాసి, ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది అయిన శ్రీ టి. వి. శర్మ జ్యేష్ఠపుత్రుడు డాక

మద్రాసు సాపర్స్ ఎక్స్-సర్వీస్‌మెన్స్ రాలీ

గుంటూరులో — 12-4-75 & 13-4-75 తేదీలలో

మద్రాసు ఇంజనీర్ గ్రూప్ సర్వీసు యొక్క ఎక్స్‌సర్వీసుమెన్స్ రాలీ ఏప్రిల్ 12, 13 తేదీలలో గుంటూరులో జరుగుతుంది. 12-4-1975 తేదీ 09.00 గంటలకు ప్రారంభించబడును. మద్రాసు టౌన్ ఎక్స్‌సర్వీసుమెన్ అంతా 09.00 గంటలకు హాజరు కాగోరుతున్నారు. కిల్లర్ ఎ.సి. యూనిట్, కమాండంట్, మద్రాసు ఇంజనీర్ గ్రూపు అండ్ సెంటర్ హాజరు అవుతారు. ఎస్/క్రెయిన్ చార్జీలు మరియు ఇన్సిడెంటల్ చార్జీలు ఎక్స్‌సర్వీసుమెన్ చెల్లించాలి. రాలీకి హాజరు అయ్యే మద్రాసు ఇంజనీర్ గ్రూపు ఎక్స్‌సర్వీసుమెన్‌కు ఉచిత భోజన, వసతి ఏర్పాటు చేయబడును.

రిక్రూట్‌లకు మరియు డాక్టరుకు రిక్రూట్‌మెంట్ గుంటూరులో 12-4-1975 తేదీ 09.00 గంటలకు జరుగును.

ఏప్రిల్ 12 విడుదల! ఉదయం ఆటతో

పద్మనాభం మరియు రేఖామురళి జంటగా

నినుమావైభవం

విధాత బి.మురళి

మా అన్నయ్య శ్రీపద్మనాభంగారు ఈమధ్య తెలుగు ప్రపంచమహాసభలసందర్భంగా మేము ఆంధ్రదేశంలో పర్యటించి ప్రదర్శించిన వినోదకార్యక్రమాన్ని నినుమావైభవంగా రూపొందించి సమర్పిస్తున్నారు.

ఇందులో **మంచంమీదమనిషి**

అనే ఏకాంకికను, శ్రీరామలింగయ్యగారు నేనూ సరదాగా సమర్పిస్తున్నాం.

నవ్వదల్చుకున్నవాళ్ళు నిరభ్యంతరంగా ఒకటికి పదిసార్లు "నినుమావైభవం" చూసి నవ్వుకోండి! సరేనా! శెలవు.

మీ రోజారమణి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు. డి. ఇరిగేషన్ సర్కిల్ నెం. 3. విజయవాడ.

టెండరు నోటీసు పాడిగింపు

Sub: టెండరు నోటీసు నెం. 19/74-75 మరియు 25/74-75 ఆఫ్ ఇరిగేషన్ సర్కిల్ నెం. 3. విజయవాడ — టెండర్లు తీసుకొనేందుకు టైము పొడిగింపు.

Ref: 1) ఈ ఆఫీసు లెటరు నెం. TSI/106/Misc/10727/10, తేది 22-2-1975.

2) ఈ ఆఫీసు లెటరు నెం. TSI/106/Misc/11046/10 తేది 5-3-75.

టెండరు నోటీసులు వరుసగా నెం. 19/74-75 మరియు 25/74-75 దిగువ తెలియపర్చబడిన పనులకు దరఖాస్తులు మరియు టెండర్లు తీసుకొనుటకు తేదీలు దిగువ తెలియపర్చబడిన తేదీలకు వాయిదా వేయబడినవి.

I టెండరు నోటీసు నెం. 19/74-75 పని యొక్క పేరు.

1. మెదక్ జిల్లా, జహీరాబాద్ తాలూకా గడగర్ పల్లి గ్రామము. పెద్దవాగు ప్రాజెక్టు యొక్క స్పిల్ వే నిర్మాణము.

2. మెదక్ జిల్లా, జహీరాబాద్ తాలూకా, గడగర్ పల్లి గ్రామము యొక్క పెద్దవాగు ప్రాజెక్టు యొక్క ఎర్త్ డ్యాం బండ్ బలపరచుట మరియు పరిస్లిప్ కొట్టు దానిపై ఎక్స్ కావేటింగ్.

II టెండరు నోటీసు నెం. 25/74-75 పని యొక్క పేరు

1. మెదక్ జిల్లా. నర్సాపూర్ తాలూకా. రాజపేట గ్రామము యొక్క పెద్దచెరువు పునరుద్ధరణ.

III రెండు టెండరు నోటీసులు నెం. 19/74-75 మరియు 25/74-75 లకు దరఖాస్తులు మరియు టెండర్లు తీసుకొనుతేదీ.

1. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 24-4-1975.

2. టెండరు షెడ్యూళ్ళ ఇవ్వుకాలము 28-4-75 & 29-4-75

3. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ 3-5-1975 తేదీ మ॥ గం 3.00ల వరకు

టెండరు నోటీసుయొక్క ఇతర విషయాలలో మార్పు లేదు.

డి. రాజేంద్రకుమార్

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి ఇరిగేషన్ సర్కిల్ నెం. III విజయవాడ

437/Advt/75/31-3-75

శ్రద్ధాంజలి

మా యూనియన్ ప్రెసిడెంటు

శ్రీ దిక్కిన తమ్మయ్యగారు

తే. 3-4-1975 వ తేదీ లక్ష్మీవారం నాడు అకాల, ఆకస్మిక మరణము పొందినందులకు మా ప్రగాఢ సంతాపమును తెల్పుచూ దుఃఖములో మునిగియున్న వారి కుటుంబమునకు మా హృదయపూర్వక పానుభూతి తెలియపరచుచున్నాము. ఇట్లు

శ్రీ సర్వారాయ మగర్సు

ఎంప్లాయీస్ యూనియన్, చెల్లూరు.

నిర్యాణం

శ్రీమతి పుణుకొల్లు సరస్వతమ్మ

1-4-1975 మంగళవారం మమ్ముల నందరినీ దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైనారు. 10-4-1975 గురువారం పెదపారుపూడిలో పెద్దకర్మ జరుపబడును.

భర్త: పుణుకొలు రామస్వామి

కుమారులు:	కోడళ్ళు:
పుణుకొల్లు ఉమామహేశ్వరరావు	పుణుకొల్లు జయలక్ష్మి మనోహరం
,, కుటుంబరావు	,, ఉదయ లక్ష్మి
,, నాగేశ్వరరావు	,, వేంకటరత్నకుమారి
,, నిత్యనారాయణ	,, సూర్యకుమారి,
కుమార్తెలు;	అల్లుళ్ళు;
పట్టగుంట వజ్రం	పట్టగుంట వేంకటవీరభద్రరావు
జమ్ముల కిరణ్మయి	జమ్ముల తిరుమల్రావు.

ఉప్పరపాలెం గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా. బాపట్ల తాలూకా, పొన్నూరు సమితిలోని ఉప్పరపాలెం గ్రామములో ఈ దిగువనుదహరించిన పనులు చేయుటకుగాను సీల్డు టెండర్లు తి. 15-4-75 సాయంత్రం 3.00 గంటలవరకు ఉప్పరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గారిచే కోరబడుచున్నవి. అదేరోజు సాయంత్రం గం॥ 3.30 కు॥లకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో ఉప్పరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గారిచే సదరు పంచాయితీ కార్యాలయములో తెరవబడును. టెండరుదారులు ప్రతిమ ధరావత్తు పొన్నూరు పంచాయతీ కార్యాలయములో గాని లేక పొన్నూరు సబ్ ట్రెజరీలోగాని ప్రతిపట ధరావత్తు చెల్లించి తగు రసీదును టెండరుతో జతపరచవలెను. అట్లు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవలయును.

వ.నెం.	పని పేరు	పని అంచనా	చెల్లించవలసిన ధరావత్తు	పూర్తి చేయు కాలము	కంట్రాక్టరు స్వాధీనము
1.	హైవేసు రోడ్డు వద్ద నుండి ముదిదోయిన రెడ్డిమ్మ ఇంటి వరకుగల బజారుకు గ్రావెల్ వేయుట	రు. 6000/-	రు. 250/-	3 నెలలు	లంపం పరసెంటేజీ
2.	ముదిదోయిన రెడ్డిమ్మ ఇంటి నుండి గంగిశెట్టి వెంకటేశ్వర్లు ఇంటి వరకుగల బజారుకు గ్రావెలు వేయుట	5000/-	250/-	,,	లంపం పరసెంటేజీ
3	కటారి వెంకట్రావు ఇంటివద్ద నుండి హైవేసు రోడ్డు వరకుగల బజారుకు గ్రావెలు వేయుట	2600/-	130/-	,,	,,
4	గంగిశెట్టి వెంకటేశ్వర్లుఇంటి వద్ద నుండి హైవేసు రోడ్డు వరకుగల బజారుకు గ్రావెల్ వేయుట	3300/-	165/-	,,	,,

(సం) యం. తిరుపతిరాయుడు,
సర్పంచ్. గ్రామ పంచాయతీ ఉప్పరపాలెం.

టెండరు నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసులు, రైల్వేలు లేదా ప్రఖ్యాతి చెందిన సంస్థలయొక్క రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి సీలువేసిన టెండర్లు తిరిగి పిలువబడుచున్నవి.

వ.నెం.	పని పేరు	పని అంచనా	చెల్లించవలసిన ధరావత్తు	పూర్తి చేయు కాలము	కంట్రాక్టరు స్వాధీనము
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1	సివిల్ వర్క్స్:						
1.	తూర్పు గోదావరిజిల్లా కాకినాడలో గోడౌను నిర్మించుట	రు. 2 66,000	రు. 41-20	రు.పై. 6 650	K2	తొమ్మిది నెలలు	

1. టెండరు డాక్యుమెంటు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 5-9-13, సైఫాబాద్, హైదరాబాదు-4 వారి నుండి 2-4-1975 నుండి 15-4-75 వరకు కార్యాలయము పనిచేయు ఏ రోజులైనా, పని గంటలలో పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు. మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగు కార్పొరేషన్ వారి పేర డిమాండ్ డ్రాఫ్టుద్వారా గాని లేదా నగదుగాగాని చెల్లించాలి.

2. సీలువేసిన కవర్లలో టెండర్లు స్వయంగాగాని, లేదా పోస్టు ద్వారా గాని మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, హెచ్. నెం: 5-9-13, ప్రెయిగ్ హౌస్, సైఫాబాద్, హైదరాబాదు-500004 వారిచే 16-4-75 తేదీ మ॥ గం॥ 3-00ల వరకు తీసుకోబడును తరిగి అదే రోజు మ॥ గం॥ 3-30లకు తెరవబడును. టెండర్లు తెరచు సమయములో టెండరుదార్లు లేదా వారి అధికారయుత ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

3. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు మరియు ఎర్నెస్టుమనీ డిపాజిట్లు డిమాండ్ డ్రాఫ్టుద్వారాగాని లేక నగదుగాగాని చెల్లించాలి.

4. టెండరుదార్లు సాల్వెన్సీ సర్టిఫికెట్లు, ఇన్‌కంటాక్స్ మరియు సేల్సుటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్లు టెండర్లుతోపాటు దాఖలుచేయాలి. అట్లు దాఖలు చేయనిచో తిరస్కరించబడును.

5. ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను విరమించు అధికారము మేనేజింగ్ డైరెక్టరు రిజర్వు చేసుకొనియున్నాడు.

6. కంట్రాక్టు దక్కినవారిచే తేదీనుండి పదిరోజు దినములలోగా పని ప్రారంభింపకపోయినచో కంట్రాక్టు రద్దుపరచబడును. ఎర్నెస్టుమనీ డిపాజిట్ స్వాధీనం చేసుకోబడును.

7. యం. డి. ఎస్. ఎస్. ప్రకారము పనిచేయించాలి.

మేనేజింగ్ డైరెక్టరు.

ఎన్. ఎం. ఆర్ పద్ధతి రద్దుకు ప్రభుత్వం యోచన

మంత్రి శ్రీ అంజయ్య వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 7— రాష్ట్రంలోని ఎన్. ఎం. ఆర్. కంటింజెంట్ ఉద్యోగుల పద్ధతి రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య నన్ని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కార్మిక సంఘ తృతీయ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఆ విషయం పరిశీలించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ సిఫారసుల దృష్ట్యా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని అయన చెప్పారు.

పారిశ్రామిక శాంతి నిలబెట్టడానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించి, తన సమ్మెలో పాల్గొన్నందుకు ఉద్యోగులనుంచి తొలగించటం గాని, సస్పెండ్ చేయడంగాని జరిగిన రైల్వే ఉద్యోగులను రాష్ట్ర కార్మికమంత్రిత్వశాఖ చేసిన కృషి ఫలించింగా తిరిగి చేర్చుకోవడం జరిందని శ్రీ అంజయ్య చెప్పారు.

అసెంబ్లీలో పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్

శ్రీ శ్రీరాములు వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 7 — కనీసం రాష్ట్రాన్నయినా పటిష్టమైన ప్రత్యామ్నాయ రాజకీయవేదిక పుంజుకోవలసిన అవసరం కలదని శాసనసభలో పీపుల్స్ డెమొక్రాటిక్ గ్రూప్ నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు పేర్కొన్నారు.

అయన ఇక్కడ ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూర్తి మెజారిటీతో ప్రభుత్వం పడవడం ప్రజాస్వామ్యానికి క్షేమం కాదన్న సంగతి ప్రజలు ఎంత త్వరగా గుర్తించితే అంత మంచిదని అన్నారు.

మూడు పార్టీలతో ఏర్పడిన పి. డి. గ్రూప్ కావడానికి ఉన్నవర్గమే అయినా, ప్రభుత్వం విజ్ఞప్తిరూపాన్ని ఇయటపెట్టడంలో, ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలోనే చేసిన కృషివల్ల అయన తృప్తిని వ్యక్తం చేశారు.

మద్రాసు నగరానికి శివార్లైన తిరువళ్ళూరులో జరిగిన బ్యాంకి దోపిడీ గురించి అడుగుతూ ఇవ్వగల వ్యక్తికి పదివేల రూపాయలకు బహుమతిగా ఇవ్వగలమని పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ ప్రకటించారు.

వినండి

జెమినీవారి రేడియో ప్రోగ్రాం

అందరూ మంచివారే

ఆకాశవాణి వివిధ భారతిలో నేటి రాత్రి గం॥ 9-30 లకు

తమిళనాడులో విద్యుచ్ఛక్తిపై కోత 75 శాతానికి హెచ్చింపు

మద్రాసు, ఏప్రిల్ 7— నైవేలినుంచి, రాష్ట్రంలోని ఇతర థర్మల్ స్టేషన్లనుంచి జరిగే విద్యుచ్ఛక్తి సప్లయి తగ్గిన ఫలితంగా కలెత్తిన విద్యుత్తు కొరతనివ్వాలని తమిళనాడు ప్రభుత్వం కొన్ని పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని పూర్తిగా నిలిపివేయడంలోసహా అత్యవసర పరిస్థితుల ప్రాతిపదికపై కొన్ని చర్యలు తీసుకొంటున్నట్టు మొన్న ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలను వివరిస్తూ, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి ఎస్. జె సాదిక్ పాషా మొన్న అసెంబ్లీలో ఒక ప్రకటన చేశారు.

రాష్ట్రంలో నిరంతరాయంగా పని చేయని అన్ని పరిశ్రమలు, అత్యవసరం కాని పరిశ్రమలను గ్రిడ్‌నుంచి విద్యుచ్ఛక్తి తీసుకోవడం నిలిపివేయాలని వాటి యజమానులను విద్యుచ్ఛక్తి బోర్డు కోరిందని మంత్రి శ్రీ పాషా చెప్పారు.

శ్రీ ధారియాకు పూనా డి. సి. సి. అధ్యక్షుని ఆదేశం

పూనా, ఏప్రిల్ 7— మహారాష్ట్ర పి. సి. సి అధ్యక్షుని అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు చేవరకుగా క్షమాపణ చెప్పుకునేవరకు మాజీ కేంద్రమంత్రి శ్రీ మోహన్‌ధారియా పూనా నగరంలోగాని, జిల్లాలోగాని కాంగ్రెస్ సభలలో ప్రసంగించడానికి అనుమతించరు

ఈ మేరకు పూనా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నాందేవ్‌రావ్, డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎం డిమార్ పయుక్తంగా, మొన్నరాత్రి జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో అడేశించారు.

జె.పి. అనుబంధ ప్రకటనలు చేయవలదని కోరుతూ పి.పి.సి. అధ్యక్షుడు శ్రీ పి. కె నావంత్ వ్రాసిన లేఖను 'పత్రికలలో పారవేసే ఉత్తరంగా" శ్రీ ధారియా అభివర్ణించినట్టు తెలుస్తున్నది.

నిన్నటి సమావేశానికి కేంద్ర మంత్రి శ్రీ భాడిల్కర్, మహారాష్ట్ర మ త్రి. తదితర ప్రముఖ నాయకులు హాజరయ్యారు.

ఈ మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ పంపు మీయొక్క డీజల్ ఇంజనును సజీవముగా నుంచును



దీనిని అసలైన మైకో విడిభాగములతో సురక్షితముగా నుంచండి



MICO

LICENCE BOSCH

అనుమతింపబడిన విక్రేత:
శ్రీ అరుణా ఆటోమొబైల్స్
సరస్వతీ పార్క్ దగ్గర దాబా గార్డెన్స్
విశాఖపట్నం-4

65

SISTA'S-MICO-165 TEL

UPSC

Advt. No. 14

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. One Jt Agri Marketing Adviser (Plng & Res), Dte of Marketing & Inspection, Faridabad (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1600-100-1800. Age: 50 yrs. EQ: (i) Master's deg in Agri or Agri Econ or Econ or Com. (ii) 15 yrs exp of Agri Marketing work. (iii) Adequate exp in Govt Deptts or Semi-Govt Deptts or recog res or instn commrcl concerns of repute.

2. One Sr Specialist, Sc & Tech Deptt. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1300-60-1600-100-1800 (Pre-revised). Age: 45 yrs. EQ: (i) II Cl Master's deg in Maths or Phy or Operations Res or deg in Engg. (ii) 8 yrs exp in res, design & dev or project plng & evaluation in any recog indstrl, res or any other estt of which 3 yrs shd have been in the study of problems relating to environmental effects of industrialisation.

3. One Pilot, Office of Chief Engr & Administrator, Port of New Mangalore, Shipping & Transport Min. (*Post temp likely to be made pmt*) (*Resvd for ST, to be unresvd if no ST/SC available*).
Pay: Rs. 1200-50-1500-60-1800. Age: 45 yrs. EQ: Must hold a cert of Competency as Master of Foreign Going ship issued by the Min of Shipping & Transport, Govt of India or B.O.T., U.K. or of any other Commonwealth country whose cert of Competency has Commonwealth validity. 3 yrs exp as chief offcr at a Foreign Going ship or as executive offcr in the Indian Navy.

4. One Pilot, Office of Chief Engr & Administrator, Port of New Tuticorin, Tuticorin, Shipping & Transport Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1200-50-1500-60-1800. Age: 45 yrs. EQ: Same as in item 3 above.

5. Two Dy Asstt Dir General (Med Stores), Health & F. P. Min. (*Posts temp likely to continue on long term basis*) (*1 post resvd for ST*).
Pay: Rs. 900-40-1100-50/2-1250 (Pre-revised). Age: 45 yrs. EQ: (i) Master's deg in Chemistry, Bio-Chemistry, Pharmacy or Pharmaceutical Chemistry or deg in Chemical Engg/Chemical Tech. (ii) 7 yrs exp in respons capacity in care, custody & handling of drugs & pharmaceuticals. (iii) Admin exp incl exp of controlling labour.

6. Two Lecturers in Pharmacy (Pharmaceutical Chemistry), Delhi Admn, Delhi (*Posts temp likely to continue indef*) (*Resvd for SC*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised). Age: 45 yrs. EQ: II Cl Master's deg in Pharmacy with specialisation in Pharmaceutical Chemistry. 2 yrs prof/teaching exp in Pharmaceutical Chemistry.

7. One Lecturer in Pharmacy (Bio-Chemistry), Delhi Admn., Delhi (*Post temp likely to continue indef*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35 950 (Pre-revised). Age: 40 yrs. EQ: II Cl Master's deg in Bio-Chemistry. 2 yrs teaching/prof exp in Bio-Chemistry.

8. One Lecturer in Pharmacy (Mnfctring), Delhi Admn, Delhi (*Post temp likely to continue indef*).
Pay: Rs 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised). Age: 40 yrs. EQ: II Cl Master's deg in Pharmacy with specialisation in mnfctring. 2 yrs prof/teaching exp in mnfctring.

9. One Lecturer in Pharmacy (Micro-biology), Delhi Admn, Delhi (*Post temp likely to continue indef*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised). Age: 40 yrs. EQ: II Cl Master's deg in Pharmacy with specialisation in Micro-biology. 2 yrs teaching/prof exp in Micro-biology.

10. One Lecturer in Pharmacy (Pharmacology), Delhi Admn, Delhi (*Post temp likely to continue indef*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised). Age: 40 yrs. EQ: II Cl Master's deg in Pharmacy with specialisation in Pharmacology. 2 yrs teaching/prof exp in Pharmacology.

11. One Lecturer in Pharmacy (Pharmaceutical Engg), Delhi Admn, Delhi (*Post temp likely to continue indef*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised). Age: 40 yrs. EQ: II Cl Master's deg in Pharmacy. 2 yrs teaching/prof exp in Pharmaceutical Engg.

12. Three Jr Specialists in Surgery, Health & Family Plng Deptt, Govt of Pondicherry (*Posts temp, to be retained on pmt basis*) (*1 post each resvd for SC & ST*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 35 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad deg or dip in Surgery. (iii) 3 yrs exp in the speciality.

13. One Jr Anaesthetist, Govt of Goa, Daman & Diu (*Post temp likely to continue & eventually be made pmt*) (*Resvd for SC*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: 45 yrs. EQ: (i) A recog medical qual. Or A deg of Goa Medical School (Medico-Cirurgiao). (ii) Completion of compulsory rotating internship.

14. Two M.O.s, Dandakaranya Project, Deptt of Rehab. (*Posts temp likely to continue indef*) (*1 post resvd for SC, failing for ST & failing both, will be unresvd*).
Pay: Rs. 325-25-500-30-590-EB-30-800 (Pre-revised) plus NPA @ 25% of pay subject to minimum of Rs. 150 & maximum of Rs. 400 p.m. Age 30 yrs. EQ: A recog medical qual. Completion of compulsory rotating internship.

15. Three Marketing Offcrs, Group III, Dte of Marketing & Inspection, Agri & Irrig Min. (*1 post pmt & 2 temp, apptt on temp basis*) (*Pmt post resvd for ST*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: 35 yrs. EQ: B.Sc (Tech) in Oil Tech or B.Sc (Food Tech) or B.Sc (Chemical Tech) or M.Sc in pure or Applied Chemistry or in Agril Chemistry or in Dairying. 2 yrs exp in the field of analytical work of organic material or in the field of marketing of milk & milk products, oils & fats incl essential oils & allied commodities.

16. Four Demonstration Offcrs/Sr Tech Asstts, Food & Nutrition Board, Agri & Irrig Min. (*Posts temp likely to continue indef*) (*2 posts resvd for SC*) (*1 post resvd for ST, failing for SC & failing both unresvd*).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: 30 yrs. EQ: A deg in Sc with Chemistry or Bio-chemistry or Nutrition or Home Sc or Physiology as one of the subjects or Deg in Agri or Food or Fruit Tech. 3 yrs res or pract exp in food processing or food tech or exp in field & extension work relating to nutrition, fruit & vegetable preservation etc.

17. One Clinical Psychologist, Rural Mental Health Scheme, Hospital For Mental Diseases, Ranchi (*Post temp likely to continue on yr to yr basis*) (*Resvd for ST, failing for SC*).
Pay: Rs. 650-30-740-35-880-EB-40-960. Age: 40 yrs. EQ: (i) II Cl Master's Deg in Psychology. (ii) Post-grad Dip in Clinical Psychology or Dip in Guidance Psychology. (iii) 2 yrs exp as Clinical Psychologist in a Mental Hospital, Child Guidance Clinic or Psychiatric Deptt of a Genl Hospital or a Teacher or Res worker in the field of Clinical Psychology.

18. One Jr Scientific Offcr, Naval Physical & Oceanographic Lab, Cochin, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl M.sc in Physics/Applied Physics/Geo-Physics.

19. One Librarian, Home Min. (*Post pmt, apptt will initially be made on temp basis*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: 35 yrs. EQ: (i) Master's deg of recog Univ. (ii) Deg or Dip in Librarianship. (iii) 5 yrs exp in a Lib of standing.

20. Two Sr Museum Lecturers, National Museum, New Delhi (*1 post pmt & 1 temp, apptt on temp basis*) (*1 post resvd for SC*).
Pay: Rs. 650-25-750-EB-30-900 (Revised). Age: 35 yrs. EQ: (i) Master's deg of recog Univ in History or eqv with knowledge of Indian antiquities. (ii) Dip in Museology & 2 yrs exp in a Museum of standing or a comparable instn. Or 4 yrs exp in a Museum of standing or comparable instn.

CORRIGENDUM

Four Farm Radio Offcrs, A.I.R., I & B Min.
(UPSC Advt 4 item 3 published on 25.1.75). Essential Qualifications for the posts are: (i) Deg in Agri. (ii) 5 yrs exp in Agril Extension/Information work in Agri Dev of the Central/State Govts or U.T.s. (iii) Exp of preparation & processing of Agri information for popular presentation, pref through Radio Broadcasts. Closing date for receipt of applications extended to 5.5.75 (19.5.75 for applicants from abroad & for those in the Andaman & Nicobar Islands & Lakshadweep). Those who have applied need not apply again.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE: (i) For items 3 & 4: 4.8.75; (ii) For other items: 5.5.75 (19.5.75 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

★ The above gives abridged information of posts etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, item & Advt No.
★ Age on 1.1.75 (age concession for displaced persons, SC, ST & Govt servants unless stated otherwise).
★ Qualifications relaxable at Commission's discretion.
★ Higher initial pay may be given according to qualifications.
★ Application Fee in Indian Postal Order for Rs. 8 (Rs. 2 for SC and ST); candidates abroad pay fee to Indian Embassy.

ABBREVIATIONS: SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

INDIAN ADMINISTRATIVE SERVICE ETC. EXAMINATION, 1975.
TO BE HELD FROM 6TH OCTOBER, 1975.

Notified on: 15th March, 1975
Closing Date: 12th May, 1975 (26th May, 1975 for candidates abroad).

Advt 560 (1)/75

అమె పెరిగి పెద్దదైన చాలా కాలం తర్వాత కూడ ఆ ఫోటో గుర్తుంటుంది.

(జత 120 ఫిల్మ్‌రోల్ పైనా 12 పెద్ద (6x6 సెం.మీ.) ఫోటోలు వస్తాయి. ప్రత్యేకమైన మల్టి-కోటెడ్ లెన్సు, మరియు ఫ్లాష్‌గన్ అనవసరతలో అస్తాయి. సున్నితమైన పంట్లు మరియు విలార్డ్‌మెంట్ కోసం అగ్ఫా-గెవార్ట్ ఫోటో పేపర్లు కావాలని అడగండి.
అగ్ఫా-గెవార్ట్ అధికృత విక్రయదారులు అందరి వద్ద దొరుకుతాయి.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: అగ్ఫాగెవార్ట్ ఇండియా లిమిటెడ్, మర్చంట్ చాంబర్స్, 41, న్యూ మెరైన్ లైన్స్, బొంబాయి-400 020
శాఖలు: బొంబాయి, న్యూ ఢిల్లీ, కలకత్తా, మద్రాసు.
అధికారిక గ్రాఫిక్ సప్లయర్లు ఉత్పత్తిదారులైన అగ్ఫా-గెవార్ట్, లండన్ వారి ఇమ్యూనిస్ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.
(అడియాలో తయారుచేయబడినది: ది న్యూ ఇండియా ఇంపర్టర్స్ లి.)

SMOES/AG/275 TEL

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao.